


విజయభాను

45వ వార్షికోత్సవం

విశాఖపట్నం, బుధవారం 06-04-2022 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 45 సంచిక : 169 పేజీలు : 08 వెల : 1 రూపాయి

# రాష్ట్ర ఆర్ధిక ప్రగతికి సహకరించండి

- రాష్ట్రానికి సంబంధించి పలు కీలక అంశాలపై చర్చ
- పోలవరం ప్రాజెక్ట్ సవరించిన అంచనాలను ఆమోదించాలి
- భోగాపురం అంతర్జాతీయ ఎయిర్‌పోర్ట్ సైట్ క్లియరెన్స్ ఇవ్వాలి
- రాష్ట్రానికి కేంద్రం ఆర్థిక సహకారమే ప్రధాన అజెండాగా ఢిల్లీ పర్యటన
- విభజన నేపథ్యంలో రాష్ట్రానికి రావాల్సిన రెవెన్యూ లోటు భర్తీ చేయాలి

**ప్రధాని మోదీతో సీఎం జగన్ భేటీ**





న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భేటీ అయ్యారు. ప్రధానితో గంటకు పైగా సీఎం భేటీ కొనసాగింది. రాష్ట్రానికి సంబంధించి పలు కీలక అంశాలపై చర్చ జరిగింది. ప్రధానికి వినతి పత్రం కూడా సీఎం అందజేశారు. పోలవరం ప్రాజెక్టు, కడప స్టీల్ ప్లాంట్, జాతీయ ఆహార భద్రతా చట్టం అర్హుల ఎంపికలో హేతుబద్ధత, తెలంగాణ డిస్కంల నుంచి రాష్ట్రానికి బకాయిలు తదితర అంశాలను ప్రధాన మంత్రికి సీఎం నివేదించారు. ముఖ్యమంత్రి నివేదించిన అంశాలపట్ల ప్రధాని సానుకూలంగా స్పందించారు.

**ప్రధానికి సీఎం నివేదించిన అంశాలు:**

పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి సవరించిన అంచనాలకు ఆమోదం తెలపాలని కోరుతున్నాను. 2019, ఫిబ్రవరి 11న జరిగిన టెక్నికల్ అడ్వైజరీ కమిటీ పోలవరం ప్రాజెక్టు సవరించిన అంచనాలను రూ. 55, 548.87 కోట్లుగా నిర్ధారించింది. ఈ అంచనాలకు వెంటనే ఆమోదం తెలపాలని విజ్ఞప్తిచేస్తున్నాను. ప్రాజెక్టును పూర్తిచేయడానికి ఇంకా రూ.31,188 కోట్లు ఖర్చు చేయాల్సిన అవసరాన్ని మీ ముందుకు తెస్తున్నాను. ఇందులో నిర్మాణ పనులకోసం రూ.8,590 కోట్లు, భూ సేకరణ ?పునరావాసంకోసం రూ.22,598 కోట్లు ఖర్చవుతుంది.

పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో కాంపొనెంట్ వైజ్‌గా బిల్లుల చెల్లింపును సవరించాలని కోరుతున్నాం. దీనివల్ల రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఖర్చుకు, కేంద్ర చెల్లిస్తున్న బిల్లులకు మధ్య చాలా వ్యత్యాసం ఉంటోంది. ఈ ఆంక్షల వల్ల రూ.905 కోట్ల బిల్లులను కూడా పోలవరం ప్రాజెక్ట్‌అథారిటీ తిరస్కరించింది. కాంపొనెంట్‌వారీగా కాకుండా మొత్తం ప్రాజెక్టులో జరిగే పనులను టరిగణ లోకి తీసుకోవాలని విజ్ఞప్తిచేస్తున్నాను. అంతేకాకుండా నిధులను సకాలానికే విడుదలచేయాలని కోరుతున్నాను. పోలవరం ప్రాజెక్ట్ కారణంగా నిర్వాసితులైన కుటుంబాలకు ఎలాంటి ఆలస్యం లేకుండా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీని నేరుగా వారి బ్యాంకు ఖాతాలకు బదిలీచేయాలని కోరుతున్నాను.

జాతీయ ఆహార భద్రతా చట్టం కింద లబ్ధిదారుల గుర్తింపుకోసం అనుసరిస్తున్న విధానం లోపభూయిష్టంగా ఉంది. దీనివల్ల ఏపీకి అన్యాయం జరుగుతోంది. రాష్ట్రంలో 1.45 కోట్ల కుటుంబాలకు రేషన్ అందిస్తుంటే, ఇందులో కేంద్రం నుంచి కేవలం 0.89 కోట్ల కుటుంబాలకు మాత్రమే అందుతోంది. మిగిలిన 0.56 కోట్ల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వమే సొంతంగా నిధులు ఖర్చుచేస్తూ రేషన్ ఇస్తోంది. ఆర్థికంగా బాగున్న మహారాష్ట్ర, కర్ణాటక లాంటి రాష్ట్రాల్లో గ్రామీణ ప్రాంతాల్లోని 75శాతం, పట్టణ-నగర ప్రాంతాల్లోని 50శాతం ప్రజలకు రేషన్‌ను కేంద్ర ప్రభుత్వం ఇస్తుంటే, ఏపీలో మాత్రం 61శాతం రూరల్, 41శాతం అర్బన్ ప్రజలకు తరువాయి 2లో..

## విశాఖలో భూములపై టీడీపీ తప్పుడు ప్రచారం చేస్తోంది

**రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ**



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : విశాఖలో భూములపై టీడీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. మంగళవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, చంద్రబాబు తప్పులను సరిదిద్దుతుంటే తిరిగి తమపైనే ఆరోపణలు చేస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పు తరువాయి 2లో..



బాబు జగ్జీవన్ రామ్ 115వ జయంతి వేడుకల సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నివాళులు అర్పించారు. “స్వాతంత్ర్య సమర యోధుడు, జనం కోసమే తన జీవితాన్ని అంకితం చేసిన నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ గారు. సుదీర్ఘకాలం పార్లమెంటేరియన్‌గా, ఉప ప్రధానిగా ఆయన దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయం. నేడు ఆయన జయంతి సందర్భంగా నివాళులు” అంటూ ట్వీట్ చేశారు సీఎం జగన్. స్వాతంత్ర్య సమర యోధుడు, జనం కోసమే తన జీవితాన్ని అంకితం చేసిన నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ గారు. సుదీర్ఘకాలం పార్లమెంటేరియన్‌గా, ఉప ప్రధానిగా ఆయన దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయం.

### వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో

## బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు

తాడేపల్లి: తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో బాబూ జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి, పార్టీ నేతలు బాబు జగజ్జీవన్ రామ్‌కి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అంబేడ్కర్, జగజ్జీవన్ రామ్ లు ఒకరు ఆలోచన..మరొకరు ఆచరణ. ఈ రోజు ఈ దేశం ఇలా సమతా దిశగా ఉందంటే అది వారిద్దరి కృషే. వైఎస్సార్సీపీలోనే దళిత డీఎన్ఏ ఉంది. ఈ ప్రభుత్వం మైనారిటీ, ఎస్సీ, ఎస్టీ, బీసీల అభ్యున్నతి కోసం పాటు పడుతోంది. రాజకీయ సాధికారితలో భాగంగా తరువాయి 2లో..




# దళిత హక్కుల పరిరక్షకులు జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తి

### జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి






విశాఖపట్నం (విజయభాను న్యూస్) : సమసమాజ నిర్మాణం కోసం జీవితాంతం పోరాడిన చైతన్య మూర్తి, భారత్ మాజీ ఉపప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 115వ జయంతి సందర్భంగా బీచ్ రోడ్లో ఆయన విగ్రహానికి నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి జడ్పీ ఛైర్మెన్ సుభద్ర, విశాఖ కలెక్టర్ ఎ.మల్లికార్జున్,జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ దళిత హక్కుల పరిరక్షకులు జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిగా మనందరం బడుగువర్గాల అభ్యున్నతి కోసం కృషి చేద్దామని సూచించారు.దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటంచేస్తూనే సామాజిక సమానత్వంకోసం కృషి చేసిన మహనీయులు బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు.దళితుల హక్కుల అమలులో కీలక పాత్ర పోషించడంతో పాటు వారు విద్యావంతులుగా, ఆత్మాభిమానం కలిగిన వారిగా ఉండాలని పరితపించారని కొనియాడారు.తాను అదిరోహించిన ప్రతి పదవితో వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన మార్గదర్శి జగ్జీవన్ రామ్ అని,ఆయన ఆదర్శాలతో మనమంతా ముందుకు సాగుదామని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బడుగు వర్గాల అభ్యున్నతి కోసం అనునిత్యం పోరాటం చేసిన యోధుడు అని,స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్న వీరుడని, నిమ్నజాతుల ఎదుగుదలకు తరువాయి 2లో..

# అట్టహాసంగా గీతం యువజనోత్సవం " గుసాక్ కార్నివాల్"

## సాంప్రదాయ దుస్తులలో మెరిసిన యువత

సాగర్‌నగర్ (విజయభాను న్యూస్) : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో విద్యార్థులను నూతన అలోచనల వైపు నడిపించడానికి ఏర్పాటైన గీతం యూనివర్సిటీ సైన్స్ యాక్టివిటి సెంటర్ (గుసాక్) ఆధ్వర్యంలో సాంకేతిక సాంస్కృతిక యువజనోత్సవం గుసాక్ కార్నివాల్ మంగళవారం అట్టహసంగా ప్రారంభమైంది. వందలాది మంది విద్యార్థుల సమక్షంలో గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ ముఖ్యఅతిథిగా హజరై గీతం కేంపస్ లైఫ్ ప్రో-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావుతో కలసి ఈ ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులలో నూతన ఆలోచనలను ప్రోత్సహించడానికి ప్రత్యేకంగా నూతన ఆవిష్కరణలను స్టార్టప్‌లుగా మార్చడానికి అవసరమైన మార్గదర్శకం చేస్తామన్నారు. గీతం యూనివర్సిటీ సైన్స్ యాక్టివిటి సెంటర్ (గుసాక్) ద్వారా పలువురు విద్యార్థులు తమ పేటెంట్‌లను స్టార్టప్ కంపెనీలుగా మార్చడం అభినందనీయమన్నారు. గుసాక్ కార్నివాల్‌లో భాగంగా వివిధ రాష్ట్రాల, వివిధ దేశాలకు చెందిన విద్యార్థులు తమ సంస్కృతిని ప్రతిబింబించే సాంప్రదాయ దుస్తులు ధరించి సందడి చేసారు.


బాలయోగి కళాప్రాంగణంలో నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో గీతం స్టూడెంట్ లైఫ్ డిప్యూటీ డైరక్టర్ మనాలి భట్టాచార్య, గుసాక్ కార్యనిర్వహణ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని రూపొందించబడింది

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : బ్యాంకు ఆఫ్ బరోడా హిందీలో ప్రారంభించింది దేశంలోని ప్రముఖ బ్యాంక్ బ్యాంక్ ఆఫ్ బరోడా ఇటీవల హిందీ బాషలో తన WhatsApp బ్యాంకింగ్ సేవను ప్రారంభించింది. భారతీయ భాషలో బ్యాంక్ అందించే ఈ సేవ ఒక ప్రత్యేకమైన చొరవ మరియు ఇది సామాన్యుల సౌకర్యాని దృష్టిలో ఉంచుకుని రూపొందించబడింది. బ్యాంకు యొక్క WhatsApp బ్యాంకింగ్స్ ద్వారా కస్టమర్లు ఇప్పుడు వివిధ బ్యాంకింగ్స్ కార్యాలను సులభంగా యాక్సిస్ చేయగలగుతారు. హిందీలో ఈ సేవను ప్రారంభించడానికి కస్టమర్ల రిజిస్టర్డ్ నెంబర్ల నుండి 843388877కు "హాయ్" అని పంపాలి. వినియోగదారుడు హిందీలో WhatsApp బ్యాంకింగ్ కింద అందించబడిన సౌకర్యాలను సద్వినియోగం చేసుకోగలుగుతారు. కస్టమర్ల ఖాతా బ్యాలెన్స్, ఖాతా స్టేట్ మెంట్, చెక్కు బుక్ అభ్యర్థన, చెక్కు బుక్ స్థితి, అతని రిజిస్టర్డ్ ఇమెయిల్ ఐడి, ఫాస్ట్ ట్యాగ్ బ్యాలెన్స్, డెబిట్ కార్డు, లావాదేవీలను నిలిపివేయడం, సంపద వంటి ఇతర సౌకర్యాలను పొందవచ్చు. ఈ సేవ ద్వారా నిర్వహణ సేవ, డిజిటల్ బ్యాంకింగ్ రంగంలో వాట్సాప్ బ్యాంకింగ్ సదుపాయం బ్యాంకింగ్ రంగంలో ఒక ముఖ్యమైన చొరవ. ఇది చాలా బ్యాంకింగ్ సేవలను కస్టమర్లకు తక్షణమే అందించగలిగింది. ఈ సదుపాయం ద్వారా బ్యాంక్ కష్టమర్‌కు 24 గంటలూ బ్యాంకింగ్ సేవలను అందించగలుగుతుంది మరియు సాఫీగా బ్యాంకింగ్ ను నిర్ధారిస్తూ తన కస్టమర్ బేస్ ను కూడా పెంచుకోగలగుతుంది. భారతీయ భాషలో ఇటువంటి సౌకర్యాన్ని అందిచే ప్రముఖ బ్యాంకులలో బ్యాంక్ ఆఫ్ బరోడా ఒకటి.

## నాలుగేళ్ళలో కేంద్ర పన్నుల్లో రాష్ట్ర వాటా 1,20,875 కోట్లు

*- రాజ్యసభలో విజయసాయి రెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు*



న్యూఢిల్లీ (విజయభాను న్యూస్) : గడచిన నాలుగు ఆర్థిక సంవత్సరాల్లో కలిపి కేంద్ర పన్నులలో వాటా కింద ఆంధ్రప్రదేశ్‌కు లక్షా 20 వేల 875 కోట్ల రూపాయలు విడుదల చేసినట్లు ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధరి తెలపారు. రాజ్యసభలో మంగళవారం వైఎస్సార్సీపీ సభ్యులు వి.విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ ఈ విషయం వెల్లడించారు, 2018-19 నుంచి 2020-21 ఆర్థిక సంవత్సరాల వరకు ప్రత్యక్ష పన్నుల కింద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి వచ్చిన నికర వసూళ్ళు లక్షా 29 వేల 267 కోట్ల రూపాయలని ఆయన తెలిపారు.

ఇది కాకుండా పైన తెలిపిన నాలుగు ఆర్థిక సంవత్సరాలలో జీఎస్టీ కింద ఆంధ్రప్రదేశ్ నుంచి వసూలైన మొత్తం లక్షా 11 వేల 312 కోట్ల రూపాయలని చెప్పారు. ప్రత్యక్ష పన్నులు, జీఎస్టీ కింద ఆంధ్రప్రదేశ్ నుంచి వసూలైన మొత్తం రెండు లక్షల 40 వేల 579 కోట్ల రూపాయలు. ఆర్థిక సంఘం సిఫార్సులకు అనుగుణంగా కేంద్రం వసూలు చేసిన పన్నులలో ఆంధ్రప్రదేశ్ వాటాగా ఇచ్చింది లక్షా 20 వేల 875 కోట్ల రూపాయలని మంత్రి గణాంకాలతో సహా వివరించారు.

# అంధబాలికల పాఠశాలలో గీతం ఎన్ఎస్ఎస్ శిబిరం




సాగర్‌నగర్ (విజయభాను న్యూస్) : స్థానిక సాగర్‌నగర్ పరిధిలోని ప్రభుత్వ అంధబాలికల పాఠశాలలో గీతం జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో ప్రత్యేక శిభిరంలో భాగంగా మంగళవారం తేది: గీతం స్కూల్ ఆఫ్ లా ఎన్ఎస్ఎస్ వలంటీర్లు విద్యార్థుల ఆరోగ్యరక్షణ-పోషకాహారంపై అవగాహన కల్పించారు.

పాఠశాల బాలికలలకు విద్యా, ఉపాదిఅవకాశాలపై వివరాలు తెలియజేశారు. ఎన్ఎస్ ఎస్ వలంటీర్లు పాఠశాల విద్యార్థినిలకు పోషకాహారం, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ లా డైరక్టర్ ప్రొఫెసర్ ఆర్.అనితారావు, ప్రొఫెసర్ రాఘవయ్య, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎ.శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జె.ప్రతిమ, పాఠశాల ప్రిన్సిపాల్ మహేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏయూలో ఘనంగా జగ్జీవన్‌రామ్ జయంతి

విశాఖపట్నం, సమగ్రత కలిగిన పరిపాలనా దక్షునిగా బాబు జగ్జీవన్‌రామ్ నిలుస్తారని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకుని మంగళవారం ఉదయం ఏయూలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. దేశంలో అత్యున్నత పదవులను చేపట్టి, వాటిని సమర్ధవంతంగా నిర్వహించి, తన పరిపాలనా దక్షతతో జగ్జీవన్‌రామ్ దేశానికి ఖ్యాతి తెచ్చారన్నారు. దార్శనిక ఆలోచనలతో ఆయన తీసుకున్న నిర్ణయాలు, అమలు చేసిన విధానాలు దేశ ప్రజలకు ఎంతో ఉపయుక్తంగా నిలచాయన్నారు. ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత మాట్లాడుతూ జాతీయతా భావంతో ఆయన పనిచేసారన్నారు.దేశం ప్రధానం అనే విధంగా ఆయన చేపట్టిన పదవుల్లో పారదర్శకంగా, దార్శనికంగా సేవలు అందించారని గుర్తుచేసారు.

# మహిళ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన నగర మేయర్



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఆరిలోవ లో మహిళ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి. మంగళవారం ఆమె ఆరిలోవ దుర్గా బజార్ నాయుడు పోలి క్లినిక్ నందు క్రీస్తు శేషులు రాపర్తి సన్యాసి నాయుడు జ్ఞాపకార్థం వారి కుమారులు డాక్టర్ ఆర్.ఎస్ నాయుడు ఆధ్వర్యంలో మహిళల కొరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నేడు మహిళలకు సంబంధించి అనేక గైనిక్ సమస్యలు అధికంగా ఉన్నాయని, ముఖ్యంగా పేదవారు వారికున్న సమస్యలు ఆర్థిక ఇబ్బందుల వలన నిర్లక్ష్యం వహించి అగ్నికి సంబంధించిన సమస్యలను అధికం చేసుకుంటున్నారని, వార్డులో ఉన్న ప్రతి ఒక్కరు ఈ ఉచిత వైద్య శిబిరానికి వైద్య పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. స్త్రీల కోసం ప్రత్యేకంగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన నాయుడు ను మీరు అభినందించారు.

ఈ వైద్య శిబిరంలో వర్ధ ఆస్పత్రి ప్రముఖ స్త్రీల వైద్యనిపుణులు డాక్టర్ వంశీధర్ పుత్రేవు, డాక్టర్ గంటా రూపా, డాక్టర్ భ్రమర, తదితరులు మహిళలకు వైద్యం అందిస్తున్నారని ప్రజల కొరకు నిరంతరం ప్రజల్లో ఉండి వార్డులో సమస్యలను తెలుసుకొని వారి కొరకు ప్రత్యేకంగా ఈ వైద్య శిబిరం కొరకు కృషి చేసిన కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ ను మేయర్ అభినందించారు.

**మొదటి పేజీ తరువాయి**

# రాష్ట్ర ఆర్థిక ప్రగతికి సాహకరించండి

మాత్రమే రేషన్‌ను ఇస్తున్నారు. దీన్ని వెంటనే సరిదిద్దాలని విజ్ఞప్తిచేస్తున్నాను. భోగాపురం అంతర్జాతీయ ఎయిర్‌పోర్టుకు సంబంధించి సైట్ క్లియరెన్స్ అప్రూవల్ గడువు ముగిసింది. తాజాగా క్లియరెన్స్ ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈమేరకు పౌరవిమానయాన శాఖకు తగిన ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తిచేస్తున్నాను. రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రకారం కడపలో సమగ్ర స్టీల్‌ప్లాంట్ ఏర్పాటు చేస్తామని కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. స్టీల్‌ప్లాంట్ ఏర్పాటుపై కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ మెకాన్ ఇప్పటికీ తన నివేదికను ఇవ్వలేదు. రాయలసీమ, కడప జిల్లా ప్రజల ఆకాంక్షలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వమే స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు నడుంబిగించింది. దీనికోసం వైయస్సార్ స్టీల్ కార్పొరేషన్ లిమిటెడ్‌ను ఏర్పాటు చేసింది. ఈమేరకు కేంద్రం తోడ్పాటు అందించాలని విజ్ఞప్తిచేస్తున్నాను. అలాగే ఏపీ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు బీచ్‌శాండ్ మినరల్స్ ప్రాంతాలను కేటాయించాలని విజ్ఞప్తిచేస్తున్నాను. 16 చోట్ల బీచ్‌శాండ్ ఉన్న ప్రాంతాలను ఏపీఎండీసీకి కేటాయించాలని కోరుతున్నాను. అటమిక్ ఎనర్జీ విభాగం ఇప్పటికే 2 ప్రాంతాలను ఏపీఎండీసీకి కేటాయించింది. దీనికి సంబంధించిన అనుమతులు కూడా పెండింగులో ఉన్నాయి. మిగిలిన 14 ప్రాంతాలకు సంబంధించి కేటాయింపులు, అనుమతులకు ఆదేశాలివ్వాలని కోరుతున్నాను. మహమ్మారులు సోకినప్పుడు ప్రజారోగ్య వ్యవస్థ ఎంత కీలకమో ఇటీవల కోవిడ్ పరిస్థితుల్లో వెల్లడైంది. ప్రజారోగ్య వ్యవస్థలో మౌలిక వసతులను గణనీయంగా పెంచడానికి ఏపీ ప్రభుత్వం భారీ కార్యక్రమాన్ని చేపట్టింది. రాష్ట్రంలో 11 బోధనాసుపత్రులు ఉన్నాయి. కొత్తగా మరో మూడింటికి కేంద్రం అనుమతులు మంజూరుచేసింది. వీటి పనులు చురుగ్గా సాగుతున్నాయి. మరో 12 బోధనాసుపత్రులకు కూడా వెంటనే అనుమతులు ఇవ్వాలని కోరుతున్నాం.

**విభజన కారణంగా రాష్ట్రానికి భారీ నష్టం వాటిల్లింది.**

రెవిన్యూ గ్యాప్‌ను భర్తీకోసం ఇచ్చిన నిధుల్లో తీవ్ర వ్యత్యాసం ఉంది. ఆమేరకు ఆర్థికంగా ఏపీకి నష్టం వాటిల్లింది. విభజన నాటికి పెండింగ్ బిల్లుల బకాయిల రూపంలో, 10వ వేతన సంఘం సిఫార్సుల అమలులో భాగంగా ఇవ్వాల్సి బకాయిల రూపంలో తదితర కార్యక్రమాల వల్ల దాదాపు రూ.32,625.25 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం తన సొంతంగా ఖర్చు చేసింది. ఈ నిధులను రెవిన్యూ లోటు కింద భర్తీచేయాలి. రాష్ట్ర విభజన వల్ల 58.32శాతం జనాభా విభజిత ఆంధ్రప్రదేశ్‌కురాగా, కేవలం 46శాతం రెవిన్యూ మాత్రమే దక్కింది. ఉమ్మడి రాష్ట్రంలో కేవలం 9శాతం జానాభా ఉన్న హైదరాబాద్ నగరంను కోల్పోవడంద్వారా ఆ నగరం నుంచి అందే 38శాతం రెవిన్యూను కోల్పోయాం. తర్వాత వచ్చిన కోవిడ్.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గణనీయంగా దెబ్బతీసింది. దాదాపు రూ. 33,478 కోట్ల మేర ఆదాయం కోవిడ్ కారణంగా రాకుండాపోయింది. కోవిడ్ నివారణా, చికిత్సలకోసం మరో రూ.7,130 కోట్ల రూపాయలను అదనంగా ఖర్చు చేయాల్సిన అనివార్య పరిస్థితులు తలెత్తాయి. 15వ ఆర్థిక సంఘం కేటాయింపులు కూడా రాష్ట్రానికి తగ్గడం మరొక ప్రతికూల పరిణామం. గత ప్రభుత్వం హయాంలో అదనపు రుణాలకు అనుమతిచ్చారు. ఇప్పుడు ఆ అదనపు రుణాలకు సరిపడా... రాష్ట్ర రుణపరిమితుల్లో కోత విధిస్తామని అంటున్నారు. దీనివల్ల రాష్ట్రానికి నష్టం వాటిల్లుతుంది. విధించిన రుణ పరిమితిని మించి రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడూ రుణాలు తీసుకురాలేదు. ఈ పరిస్థితులను పరిగణలోకి తీసుకుని రుణాల పరిమితిని సవరించాల్సిందిగా కోరుతున్నాం. తెలంగాణ డిస్కంలు రూ.6,455.76 కోట్ల రూపాయలను ఏపీ జెన్‌కోకు చెల్లించాల్సి ఉంది. రాష్ట్రాన్ని విభజించిన నాటినుంచీ జూన్ 2017 వరకూ తెలంగాణ డిస్కంలకు చేసిన విద్యుత్ పంపిణీకి సంబంధించి ఈమొత్తాన్ని ఇవ్వాల్సి ఉంది. ఈ డబ్బును ఇప్పించాల్సిందిగా కోరుతున్నాను. ఈమేరకు తగిన ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తిచేస్తున్నాం. తీవ్ర రుణభారాన్ని ఎదుర్కొంటున్న ఏపీ విద్యుత్ పంపిణీ సంస్థలు తమ ఆర్థిక నిర్వహణకోసం ఈ డబ్బు చాలా అవసరం. అంతకు ముందు ఢిల్లీ చేరుకున్న సీఎం జగన్‌కు ఎయిర్‌పోర్టులో ఎంపీలు విజయసాయిరెడ్డి, మిథున్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మార్గాని భరత్, వంగా గీత, మాధవి, అయోధ్య రామిరెడ్డి, గురుమూర్తి, మాధవ్, రంగయ్య, రెడ్డప్ప, సత్యవతి, కోటగిరి శ్రీధర్, మోపిదేవి వెంకటరమణ ఘన స్వాగతం పలికారు.

**కేంద్ర ఆర్థిక మంత్రితో సీఎం వైఎస్ జగన్ భేటీ**

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన కీలక అంశాలపై సీఎం చర్చించారు. అనంతరం కేంద్ర జలశక్తి మంత్రి షెకావత్‌తో సీఎం జగన్ భేటీ అయ్యారు. పోలవరం ప్రాజెక్ట్‌పై ప్రధానంగా చర్చించారు. సీఎం జగన్ మంగళవారం తన ఢిల్లీ పర్యటనలో భాగంగా తొలుత ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. ప్రధానితో గంటకు పైగా సాగిన సమావేశంలో రాష్ట్రానికి సంబంధించి పలు కీలక అంశాలపై చర్చించారు. పోలవరం ప్రాజెక్టు, కడప స్టీల్ ప్లాంట్, జాతీయ ఆహార భద్రతా చట్టం అర్హుల ఎంపికలో హేతుబద్ధత, తెలంగాణ డిస్కంల నుంచి రాష్ట్రానికి బకాయిలు తదితర అంశాలను ప్రధానికి సీఎం నివేదించారు. ముఖ్యమంత్రి నివేదించిన అంశాలపట్ల ప్రధాని సానుకూలంగా స్పందించారు.

## దళిత హక్కుల పరిరక్షకులు జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తి

అహొరాత్రులు పనిచేసిన బాబు జగ్జీవన్ రామ్ మన అందరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారని తెలిపారు.

జిల్లా పరిషత్ ఛైర్మెన్ మాట్లాడుతూ నాటి ప్రజలలో ఉన్న అసమానతలను తొలగించడానికి బాబు జగ్జీవన్ రామ్ ఎనలేని కృషి చేశారని,భారత ఉప ప్రధానితో పాటు ఎన్నో ఉన్నతమైన పదవులు పొందారని,తన పోరాటంలో ఎప్పుడూ బడుగు బలహీన వర్గాల కోసమేనని ఆమె తెలిపారు. జివిఎంసి కమిషనర్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ 115వ జయంతి ఆయన్ను స్మరించుకోవడం ఎంతో సంతోషమని,ఆయన భౌతికంగా మన మధ్య లేనప్పటికీ నిమ్న జాతుల ఆశాజ్యోతి,నిత్యం మన గుండెల్లో చిరస్థాయిగా ఉంటారని,ఆయన దేశం కోసం అనేక పోరాటాలు చేశారని ఆనాటి పరిస్థితులలో బడుగు, బలహీన వర్గాల కోసం అంటరానితనం నిర్మూలన కోసం ఎన్నో ఉద్యమాల్లో పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, జాయింట్ కలెక్టర్, జివిఎంసి డిసి(ఆర్),జోనల్ కమిషనర్, జివిఎంసి పర్యవేక్షక ఇంజనీర్లు, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖలో భూములపై టీడీపీ తప్పుడు ప్రచారం చేస్తోంది

చేసిన టీడీపీ నేతలే ధర్నా చేయడం విడ్డూరం. టీడీపీ సందేహాలు తీర్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. "మధురవాడ ఐటీ హిల్స్ భూముల అడ్డగోలు కేటాయింపు పాపం చంద్రబాబుదే. కేబినెట్ నిర్ణయానికి వ్యతిరేకంగా చంద్రబాబు అప్పుడు నిర్ణయం తీసుకున్నారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భూములపై ఒప్పందం రద్దు చేయాలని భావించింది. ఎన్‌సీసీ కోర్టును ఆశ్రయించడం.. కోర్టు స్టేటస్ కో ఇవ్వడంతో సంప్రదింపులు జరిపాం. ఎన్‌సీసీ సంస్థ 2007లో రూ.90 కోట్లు ప్రభుత్వానికి చెల్లించింది. 2020లో మరో 97 కోట్లు చెల్లించింది. అసలు ఎన్‌సీసీ భూముల వ్యవహారంలో టీడీపీ తప్పు చేసింది. దోపిడీ చేయాలని ప్రయత్నించింది. టీడీపీ నాయకులు ధర్నా చేసేందుకు ముందు పూర్వ పరాలు తెలుసుకోవాలని" మంత్రి బొత్స సత్యనారాయణ హితవు పలికారు.

**వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో**

## బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు

ఒక ప్రణాళిక బద్దంగా ఇవన్నీ చేస్తున్నాం.

ఇంతకుమందు నాయకులకు మాటలు తప్ప చేతలు లేవు. కానీ మా పార్టీ మంత్రి వర్గ కూర్పు నుంచి అన్నింటిలో దళితులకు ప్రాధాన్యం ఇస్తోంది. దళితులను అన్నిరకాలుగా ముందు తీసుకురావడానికి నిబద్ధతతో చేసే ప్రయత్నాలు సఫలీకృతం అవుతున్నాయి. ఎవరో బిచ్చం వేసేదిగా కాకుండా హక్కుగా మేము ఇస్తున్నాం. బడుగు బలహీనవర్గాల వారందరూ ఈ ప్రభుత్వం ఇస్తున్న అవకాశాలు ఉపయోగించుకోవాలి. అప్పుడే రానున్న పదేళ్ళలో జగజ్జీవన్ రామ్ ఆశయాలు నెరవేరతాయి అని నొక్కి చెప్పారు. ఈ వేడుకలకు పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి, మంత్రి అదిమూలపు సురేష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మెరుగ నాగార్జున, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్, ఎమ్మెల్యేలు ఉండవల్లి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన ఎన్‌విఎస్ దిలీప్ వర్మకు ఘన సన్మానం



విశాఖపట్నం (విజయ భాను న్యూస్) : మంగళవారం బీజేపీ కార్యా లయంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్య తలు స్వీకరించిన ఎన్‌విఎస్ దిలీప్ వర్మని పార్టీ క్యాడర్ ఘనంగా సన్మా నించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ విఎస్ఎన్ కొప్పిశెట్టి, పాలిమేర శ్రీనివాస రావు, షిప్పింగ్ కార్పొరేషన్ ఇండిపెండెంట్ డైరెక్టర్ కెఎన్‌పి చక్రవర్తి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కె.సుబ్రహ్మణ్యం, బీజేపీ జిల్లా కార్య దర్శి, ఎస్సీ మోర్చా జోనల్ ఇంచారి కె.విజయబాబు, జిల్లా అన్య భాషా సెల్ కన్వీనర్ రాజ్ కుమార్ శర్మ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దిలీప్ వర్మ మాట్లాడుతూ తనకు ఈ బాధ్యతను అప్పగించినందుకు పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని మరియు మన ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు చేరువయ్యేలా ప్రయత్నిస్తానని తెలియజేశారు.

# సాయినగర్ మండల స్థాయి కబాడీ పోటీలు

సబ్బవరం (విజయభాను న్యూస్): ఈ నెల 7వ తేదీన సాయినగర్ ఇరువాడ జంక్షన్ లో వెలసిన శివాంజనేయ వార్షికోత్సవం సందర్భంగా మండల స్థాయి కబాడీ పోటీలు జరుగునని ఆలయ ధర్మకర్త మైచర్ల అప్పలరాజు మంగళవారం శివాంజనేయ ఆలయం దరి విలేకర్లకు తెలియజేశారు ఈ పోటీలలో పాల్గొనవలసిన వారు ముందుగా ఎంట్రీ ఫీజు 200 చెల్లించాలని తెలిపారు సంప్రదించవలసిన నంబర్లు గొర్లే గోవిందు 7981252676వాసు 9505973593,కబాడీ పోటీలలో మొదటి బహుమతి6వేల రూపాయలు గొంప ముత్యాలునాయిడు,రెండవ బహుమతి 4వేల రూపాయలు కొల్లి గంగునాయుడు ఆర్థిక సహాయం తో,మూడవ బహుమతి 3వేల రూపాయలు మండల లక్ష్మణ ఆర్థిక సహాయం తో విజేతలకు పోటీల అనంతరం వారి చేతుల మీదుగా అందజేస్తారని తెలిపారు.

శివాంజనేయ వార్షికోత్సవం అంగరంగవైభవంగా జరుగునని తెల్లవారుజాము నుండి స్వామివారికి ప్రత్యేక పూజలు జరుగునని తెలిపారు.

కోపరేటివ్ బ్యాంకు వైస్ చైర్మన్ పల్లా కృష్ణ ఆర్థిక సహాయం తో ఆలయం పూల అలంకరణలతో జరుగునని మధ్యాహ్నం బారీ అన్నసమారాధన జరుగు నని,బాలనాగమ్మ బుర్రకథ, చిడతలు, కోలాటం,బారీ మందు గుండు కార్యక్రమం జరుగునని తెలిపారు.

## బేడ(బుడ్గ)జంగం సంఘం ఆధ్వర్యం లో

# ఘనంగా బాబు జగజ్జీవన్ రామ్ జయంతి




పరవాడ (విజయభాను న్యూస్): భారత ఉప ప్రధాని ,అణగారిన వర్గాల అభివృద్ధి ప్రధాత బాబు జగజ్జీవన్ రామ్ 115 వ జయంతి ని పరవాడలో బేడ(బుడ్గ)జంగం సంఘం ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. సంఘము అధక్ష ,ప్రధాన కార్యదర్శులు ధూపం సత్యం ,కొరుపోలు గంగాధర్ జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు .ఈ సందర్భముగా సమాజములో అణగారిన వర్గాలవారికి ఆయన చేసిన సేవలు కొనియాడారు .ఈ సందర్భముగా పేదలకు పండ్లు ,స్వీట్స్ పంచారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తామని సంఘము ప్రధాన కార్యదర్శి కొరుపోలు గంగాధర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో సంఘ సభ్యులు పరవాడ లోవరాజు ,పూడి అప్పారావు ,చంద్రశేఖర్ ,కోనేటి రాంబాబు, పి.రాజేశ్వరరావు ,మూర్తి,కిషోర్ పాల్గొన్నారు.

# బాబూ జగ్జీవన్ రామ్..స్ఫూర్తి ప్రదాత..

## ప్రముఖ సంఘసేవకులు డాక్టర్ జహీర్ అహ్మద్..

- బాబూ జగజ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా.. వివేకానంద సంస్థలో.. పలు సేవా కార్యక్రమాలు..
- వృద్ధులకు..వస్త్రాలు, పండ్లు పంపిణీ.. ఘనంగా..అన్నదానం..



అక్కయ్యపాలెం (విజయభాను న్యూస్) : భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగజ్జీవన్ రామ్..''స్ఫూర్తి ప్రదాత'' అని డాక్టర్ జహీర్ అహ్మద్ కొనియాడారు. విశాఖ, వన్టౌన్లో ఉన్న వివేకానంద సంస్థలో..

బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన జయంతి సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రముఖ సంఘసేవకులు డాక్టర్ జహీర్ అహ్మద్, మక్సూద్ అహ్మద్, సంస్థ సభ్యులు తదితరులు.. బాబూ జగజ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వృద్ధులకు, నిరుపేదలకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఘనంగా అన్నదానం చేపట్టారు. సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు, భవానీ, సుజాత, రత్న, ఉమాదేవి సావిత్రి, రాణి తదితరులు పాల్గొన్నారు.

# అరకులో బాబు జగజివన్ 115వ జన్మదిన వేడుకలు

అరకులోయ (విజయభానున్యూస్) : జాతీయ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం. అరకు లోయలో అరకు మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శెట్టి భగత్ రామ్ ఆధ్వర్యంలో మాజీ ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. అరకు వేలి మండలము నియోజకవర్గము కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మంగళవారం ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు అరకు పార్లమెంట్ డిస్ట్రిక్ట్ ఇన్చార్జి పాచిపెంట శాంతకుమారి ఆదేశాల మేరకు బడుగు బలహీన వర్గాలఆశాజ్యోతి. రాజకీయాలలో ఓటమి ఎరుగని రాజకీయవేత్త స్వాతంత్ర సమర [illegible] వేడుకలు కేక్ కట్ చేసి పూలమాలలు వేసి నివాళులు అర్పించరు స్వాతంత్ర సమర యోధుడిగా సంఘ సంస్కర్తగా తన పరిపాలనా దక్షతతో అఖండ భారత దేశానికి విశేష సేవలందించిన మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఈ గొప్ప యోధుడుకి ఇదే మా నమసుమాంజలి తెలిపారు.

ఈ కార్యక్రమంలో అరకు వేలి మండల ఎస్.టి.సెల్ అధ్యక్షులు కొర్ర రఘురాం డుంబ్రిగుడ కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి తేడా బారికి.భీమా రావు మహిళా నాయకురాలు పాచిపెంట మాలతి పాచిపెంట ధనలక్ష్మి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబూ జగ్జీవన్ రామ్



దేవరాపల్లి, (విజయభాను న్యూస్) : స్వతంత్ర సమర యోధుడు, సంఘ సంస్కర్త అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 115 జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక బిఆర్ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ వద్ద మంగళవారం ఉదయం దేవరాపల్లి అంబేద్కర్ యూత్ సంఘం ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి సంఘ సభ్యులు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు కాటపల్లి అప్పారావు మాట్లాడుతూ అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిన రాజకీయ, సామాజిక, విప్లవ యోధుడు బాబూ జగజ్జీవన్ రామ్ అన్నారు. ఆయన సేవలను ఈ సందర్భంగా స్మరించుకొని నినాదాలు చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో జగజ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు కంచిమాల అప్పారావు, ఉపాధ్యక్షులు సబ్బవరపు మాలిబాబు, సహాయ కార్యదర్శి సబ్బవరపు శివ శంకర్, కోశాధికారి కాటపల్లి అప్పారావు (ఐ కె పి) ఆర్గనైజింగ్ కార్యదర్శి కాటపల్లి సంతోష్, సింహాద్రి, చింతాలు, వెలుసూరి అప్పల శెట్టి, పరశురాం, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సత్యారావు, పిడి రాంబాబు, జువాలజీ మాస్టర్ రఘు, పాఠశాల చైర్మన్ ఉల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ విశాఖ పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి అధ్యక్షతన

# డా.బాబూ జగ్జీవన్ రామ్ 115 వ జయంతి వేడుకలు



విశాఖపట్నం (విజయభాను న్యూస్): డా. బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా బీజేపీ విశాఖ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడూరు సంజీవ రావు ఆధ్వర్యంలో బీజేపీ విశాఖ పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి అధ్యక్షతన బీచ్ రోడ్డు లో ఉన్న డా. బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద 115 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిధిగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎంఎల్‌సి పివిఎన్.మాధవ్ ముఖ్య అతిధులుగా విచ్చేసారు.ఈ సందర్భంగా సోము వీర్రాజు మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల



సంక్షేమం కోసం అలుపెరుగని కృషి చేసిన సంఘ సంస్కర్త స్వాతంత్ర సమరయోధులు మరియు మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ కొప్పిశెట్టి, పాలిమేర శ్రీనివాస రావు, దిలీప్ వర్మ, జిల్లా ఉపాధ్యక్షులు, ఎస్సీ మోర్చా ఇంచార్జి సుబ్రహ్మణం మోర్చా జోనల్ ఇంచార్జి విజయ బాబు, షిప్పింగ్ కార్పొరేషన్ ఇండిపెండెంట్ డైరెక్టర్ చక్రవర్తి, బీజేపీ జు, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు పల్లి శ్రీనివాసులు నాయుడు, మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విజయలక్ష్మి, మాధవి లతా చార్లెస్, ములకలపల్లి ప్రకాష్, బండా పోతు రాజు, మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రాకేష్ చంద్ర గనిరెడ్డి, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మంచా నాగమల్లేశ్వరి మరియు అధిక సంఖ్యలో నాయకులూ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అప్పన్నను దర్శించుకున్న భవ్య శ్రీ చిత్ర యూనిట్





సింహాచలం (విజయభాను న్యూస్) : శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారిని మంగళవారం భవ్య శ్రీ చిత్ర యూనిట్ దర్శకులు ఆర్ వి సుబ్రహ్మణ్యం గీత రచయిత చేగొండి అనంత్ శ్రీరాం సంగీత దర్శకులు వికాస్ బాడిస, డి.ఓ.పి. బాల సరస్వతి చిత్ర నిర్మాతలు నాయుడు వెంకట్ రావు దర్శించుకొన్నారు వీరికి ఆలయ అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం తదుపరి వేద పండితులచే ఆశీర్వచనం అందించగా అధికారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి కృషి



అక్కయ్యపాలెం (విజయభాను న్యూస్) : ర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి తన వంతు కృషి చేస్తామని వి.ఎం.ఆర్.డి.ఎ చైర్ పర్సన్ అక్కరమాని విజయ నిర్మల అన్నారు, మంగళ వారం బాబుజగ్గజీవన రావు జయంతి సందర్భంగా ప్రజా రవాణా శాఖ, వైఎస్సార్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నేతలు కలిశారు. ఈ సందర్భంగా అక్కరమాని విజయనిర్మల మాట్లాడుతూ ఉద్యోగుల న్యాయ మైన హక్కులు, సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని, అలాగే పీఆర్సీ జి.ఓ త్వరతగతిన వచ్చే విదంగా చర్యలు తీసుకుంటామని ఫెడరేషన్ నేతలకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నేషనల్ మాజ్దూర్ యూనియన్ కు నుండి వైఎస్సార్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ లో చేరిన డి.కళ్యాణ్ రావును ఫెడరేషన్ నేతలు పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ అధ్యక్షుడు ఎ.వి.వి.సత్యనారాయణ, కార్యదర్శి జి.పి.రావు, రీజినల్ కార్యదర్శి ఎస్.వి.రావు, వాల్తేరు డిపో కార్యదర్శి ఎం.చంద్రరావు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### సంస్కృతానికి అగ్రాసనం

కాకతీయ రాజుల్లో గణపతిదేవుడి తర్వాత కుతుబ్‌షాహీ కాలంలో కొంత కాలం మాత్రమే ఆంధ్ర ప్రాంతాలు ఏకఛత్రాధిపత్యం కింద ఉన్నాయి. ఆంధ్రభాషను మాట్లాడే ప్రజలందరినీ ఏకఛత్రం కిందకు తెచ్చిన మొదటి వారు కాకతీయులే. ఈ కాలంలోనే ఓరుగల్లుకు ఆంధ్రనగరి అని పేరు వచ్చింది.

కాకతీయులు ఆంధ్రప్రాంతాలను పాలిస్తూ ఆంధ్రాభిమానం కలిగి ఉన్నవారు సంస్కృత భాషను అభిమానించి, సంస్కృత భాషలో శాసనాలను వేయించారు. అప్పటికి ఉత్తరభారతం తురుష్కుల చేత ఆక్రమించబడింది. సంస్కృత సాహిత్యాన్ని ఆదరించేవారు కరువైనారు. అప్పుడు సంస్కృత భాష దక్షిణ దేశానికి వలస వచ్చింది. ఎందరో సంస్కృత కవి పండితులు దక్షిణ దేశ రాజులను ఆశ్రయిం చారు. అట్లా ఆదరించిన ప్రభువుల్లో కాకతీయులు అగ్రభాగాన కలరు. అగస్త్యుడు అనే గొప్ప సంస్కృత పం డితుడు ఓరుగల్లు అనే నగరం బయట పెద్ద ఆశ్రమాన్ని నిర్మించుకున్నాడు. అతని వద్ద ఎంతో మంది సంస్కృత విద్యార్థులు విద్యలను అభ్యసించేవారు.అగస్త్యుడు స్వయంగా 74 సంస్కృత గ్రంథాలు రచించాడు. అతని కొడుకు నరసింహరుషి 'సిద్దోద్వాహము' అనే సంస్కృత లఘు కావ్యాన్ని ఓరుగల్లు గుట్టపై, శిలలపై లిఖింపచేశాడు.


1968లో ఇది పుస్తకంగా వచ్చింది. అగస్త్యుని మేనల్లుడు విశ్వనాథుడు గొప్ప పండితుడు. విద్యానాథుడు అనే మరో పండితుడు 'ప్రతాపరుద్ర యశోభూషణ' అనే అలంకార శాస్త్ర గ్రంథాన్ని రచించాడు. ఈ గ్రంథంలో ఉదాహరణలుగా ప్రతాపరుద్రుని శౌర్యపరాక్రమాలను వర్ణించే పద్యాలు ఉన్నాయి. మొట్టమొదటి సారిగా లక్షణ గ్రంథాల్లో కృతి భర్త రాజును గూర్చి ఉదాహరణ శ్లోకాలుండటం ఇదే మొదలు. మొదటి రుద్రదేవుడు సంస్కృతంలో 'నీతిశాస్త్ర ముక్తావళి'అనే గ్రంథాన్ని రచించాడు. రెండో ప్రతాపరుద్రుడు కూడా కవి. అతడు రుద్రదేవుడు అనే పేరుతో 'యయాతి చరిత్ర' అనే సంస్కృత నాటకాన్ని రచించాడు. ఇది ప్రసిద్ధ నాటకం. తెలుగులో భాస్కర కవి రచించిన రామాయణంలో కొన్ని భాగాలు రుద్రదేవుడు రచించాడు. ప్రతాపరుద్రుడే రుద్రదేవుడనే పేరుతో రచించాడని అంటారు. ఓరుగల్లుకు చెందిన గంగాదేవి బుక్కరాయల కుమారుడు కంపరాయలను వివాహం చేసుకొని అతడు మధురానగరాన్ని జయించిన ఇతివృత్తాన్ని తీసుకొని 'మధురా విజయం' అనే కావ్యాన్ని రచించింది. ఆమె అగస్త్యుని మేనల్లుడు విశ్వనాథుడు తనకు విద్యాగురువని పేర్కొన్నది. సంస్కృతంలో మహాకావ్యాన్ని రచించిన మొట్టమొదటి కవయిత్రి గంగాదేవి. ఈ కావ్యం క్రీ.శ. 1371-74 మధ్య (మధురా) విజయం రాయబడింది. ఆ తర్వాత రఘునాథ రాయల ఆస్థానంలో కవయిత్రులు సంస్కృత కావ్యాలు రాశారు.

మొత్తం సంస్కృత సాహిత్యంలోనే కావ్యరచన చేసిన మొట్టమొదటి కవయిత్రి ఓరుగల్లు వాసియైన గంగాదేవియే. గణపతిదేవుడి దగ్గర గురువుగా ఉన్న శివదేవయ్య 'పురుషార్థసారము', 'నీతిసారము', 'శివదేవధీమణి' అనే సంస్కృత గ్రంథాలను రచించాడు. తిక్కన సోమయాజి గణపతిదేవుడి ఆస్థానానికి వచ్చినప్పుడు శివదేవయ్యను చూసి.. 'ఈతడీశ్వరుడు గాని మనుజమాత్రుడు గాదు' అని ప్రస్తుతించాడు.

ఈ విధంగా ఎంతో సంస్కృత సాహిత్యం కాకతీయుల కాలంలో సృష్టించబడింది. స్వయంగా రాజులే సంస్కృత గ్రంథాలు రచించారు. ఈ విధంగా మీద కవయిత్రి రచించిన మహాకావ్యం రావడము, అనేకమంది సంస్కృత పండితులు కావ్యాలు, శాస్త్రగ్రంథాలు రచించటం తెలంగాణ గడ్డకే గర్వకారణం.

మొట్టమొదటి సారిగా లక్షణ గ్రంథాల్లో కృతి భర్త రాజును గూర్చి ఉదాహరణ శ్లోకాలుండటం ఇదే మొదలు. మొదటి రుద్రదేవుడు సంస్కృతంలో 'నీతిశాస్త్ర ముక్తావళి'అనే గ్రంథాన్ని రచించాడు.

# ఘనంగా బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు



సీతమ్మధార (విజయభాను న్యూస్) : సంస్కరణవాది, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా విశాఖ ఉత్తర నియోజక వర్గం సమన్వయ కర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె.రాజు ఘనంగా నివాళి అర్పించారు. ఈమేరకు జీవీఎంసీ 47 వ వార్డు పరిధి కప్పరాడ ప్రాంతంలో శ్రీ గౌరీ సేవ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకల్లో కెకె.రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కెకె.రాజు మాట్లడు తూ పేదలు, శ్రామికులు, సామాన్యులు, అణగారిన వర్గాలకు సామాజిక, ఆర్థిక సమానత్వం అందించేందుకు ఆయన చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేస్తూనే సామాజిక సమానత్వం కోసం కృషి చేసిన మహనీయులు బాబు జగ్జీవన్ రామ్ అని చెప్పారు. దళితుల హక్కుల అమల్లో కీలక పాత్ర పోషించడంతో పాటు వారు విద్యావంతులుగా, ఆత్మాభిమానం కలిగిన వారిగా ఉండాలని జీవితాంతం పరితపించారన్నారు.

బాబు జగ్జీవన్ రామ్ నిర్వహించిన ప్రతి పదవితో వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన మార్గదర్శి అని కెకె.రాజు కొని యాడారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్,కార్పొరేటర్ కంటిపాము. కామేశ్వరి,కో-ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, మాజీ కార్పొరేటర్ కె.వెంగళరావు, జి.నూకరాజు, సుకుమార్, కె.సొబనబాబు, పి.దాసు, పి.రాజమోహన్,ఏ.ప్రకాష్,వసంతల అప్పారావు, రాఘువులు,కృప,జగ్జీవన్ రావు,సుధా కర్, కనకరాజు,చందు రెడ్డి,ఏ.వాసు,అనిల్ 47వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగానికి విలువనిస్తూ ముఖ్యమంత్రి జగన్ పనిచేస్తున్నారు



మాధవధార (విజయభాను న్యూస్) : రాజ్యాంగానికి విలువనిస్తూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సుపరి పాలన అందిస్తున్నారని విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు అన్నారు. ఈమేరకు మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు విశాఖ ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ ఆనాడు స్వాతంత్ర ఉద్యమంలో చురుకుగా పాల్గొని అనంతరం భారత దేశ ఉప ప్రధాని గా సేవలందించిన బాబు జగ్జీవన్ రామ్ వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారని , డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగం లో రూపొందించిన అనేక సంస్కరణలు అమలుకు ఆయన కృషి చేశారని అన్నారు. ఆ మహనీయుల స్ఫూర్తితో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాజ్యాంగానికి విలువనిస్తూ బడుగు బలహీన వర్గాలు అభ్యున్నతికి అనేక రకాల సంక్షేమ పథకాలను అందించడమే కాకుండా అన్ని రంగాల్లో 50% పైబడి పదవులను వారికి కేటాయించి రాజ్యాధికారాన్ని ఇచ్చారని అన్నారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ , జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస్, స్టాండింగ్ కమిటీ మెంబర్స్ కె.వి.ఎన్.శశికళ, వావిళ్ళపల్లి ప్రసాద్, కార్పొరేటర్లు కె.అనిల్ కుమార్ రాజు, రెయ్యి వెంకటరమణ, కటిపాము కామేశ్వరి,కో-ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు,మాజీ కార్పొరేటర్లు బాక్సర్ రాజు,కె. వెంగల రావు,48 వార్డు ఇంచార్జ్ నీలి రవి,ఆళ్ల శ్రీనివాస్, వై.సిద్ధార్థ,రాయుడు శ్రీను, యన్. రవి కుమార్,షేఖ్ బాబ్జి, రమేష్,సునీల్,రామలక్ష్మి,కమల కుమారి,రత్నం, సుశీల,పద్మా, దమయంతి, వరలక్ష్మి,రాజ్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఆర్ఐ కాలేజీలో స్కిల్స్ ల్యాబ్ ఆవిష్కరించిన ఏ ఎన్ ఈ ఎస్ డైరెక్టర్ గోగినేని వెంకటరత్నం

భీమునిపట్నం : జీ వి ఎం సి భీమిలి జోన్ సంగివలస ఎన్ఆర్ఐ కాలేజీలో స్కిల్స్ ల్యాబ్ ని ఏ ఎన్ ఈ ఎస్ డైరెక్టర్ గోగినేని వెంకటరత్నం ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ల్యాబ్ పరికరాలతో వైద్య విద్యార్థులు నర్సింగ్ మరియు పారామెడికల్ కోర్సులలో చదివే విద్యార్థులు వారి నైపుణ్యం పెంపొందించు కోవడానికి ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. ఇంజక్షన్ మొదలుకొని ప్రసవం వరకు నేర్చుకోవలసిన నైపుణ్యాలన్ని స్కిల్స్ ల్యాబ్ లో అందుబాటులో ఉన్నాయనీ అన్నారు. ఇండియన్ సొసైటీ ఆఫ్ అనస్తేషియా అధ్యక్షులు డాక్టర్. చక్రరావు మాట్లాడుతూ రోడ్డు ప్రమాద సమయంలోను,గుండెపోటు వచ్చిన వాళ్ళకు సిపిఆర్ ప్రక్రియ ఎంతో ఉపయోగపడి ప్రాణాలను సైతం కాపాడే నైపుణ్యం గలదనీ తెలిపారు. ఈ ప్రక్రియను మెడికల్ సిబ్బందే కాక ,ప్రతీ ఒక్కరూ నేర్చు కోవాల్సిన ఆవశ్యకతఎంతైనా ఉందనీ చెప్పారు. అంతే కాకుండా ఈ స్కూల్స్ ల్యాబ్ లోని వసతులును అందరూ వినియోగించుకోవాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కామేశ్వర్రావు, కుచేలబాబు,మెడికల్ కళాశాల విభాగాధిపతులు, ప్రిన్సిపాల్ డాక్టర్. రాధా మాధవ్, ఎఎన్ హెచ్ సూపరింటెండెంట్ క్రిష్ణ మూర్తి శాస్త్రి ,మెడికల్ ఎడ్యుకేషన్ యూనిట్ డాక్టర్ మల్లాది శర్మ తదితరులు పాల్గొన్నారు.

## సమయం

### 'విజయ రహస్యం'

కాలం, ఖర్మం కలిసి రాలేదంటూ
జాతక చక్రం అనుకూలంగా లేదంటూ
జీవితంలో ప్రగతి సాధించలేకపోవుటకు
నెపాన్ని ఇతరులపై నెట్టేసి
నిమ్మకు నీరెత్తినట్లు హాయిగా
కూర్చునే వారు అధమాధములు
విజయం సాధించుటకు
తగిన మూల రహస్యం, సూత్రం
తమలోనే వున్నదని గ్రహించి
పట్టుదల, దీక్ష తపనలతో
క్రమబద్ధమైన ప్రణాళికతో
ధైర్యే సాహసే లక్ష్మీ అంటూ
ముందుకు సాగిన వారు ఉత్తములు
అనితర సాధ్యమైన విజయాలు వారికే స్వంతం

...కవితా రచన
సి. ప్రతాప్

## పంచాంగం

మాసం : చైత్ర; తిథి : పంచమి సా.4.21; రోహిణి సా.6.16
ఉ.వ.9.28ల 11.14; రా.వ.12.27ల 2.14.

బుధవారం
06-04-2022

a **మేషం :** దైవ, పుణ్య కార్యాక్రమాల పట్ల చురుకుగా పాల్గొంటారు. దంపతుల మధ్య సఖ్యత నెలకొంటుంది. ఉద్యోగస్తులు ఒత్తిళ్ళు, ప్రలోభాలకు పోకుండా ఏకాగ్రతతో పని చేయవలసి ఉంటుంది. స్త్రీలకు ముఖ్యుల నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. అయినవారితో ఉల్లాసంగా గడుపుతారు. నిరుద్యోగులకు ఉపాధి పథకాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. ఆలయాలను సందర్శిస్తారు.

b **వృషభం :** విద్యార్థులకు పోటీ పరీక్షల ఏకాగ్రత, సమయపాలన అవసరం. ఖాదీ, పట్టు, చేనేత, కలంకారీ వస్త్ర వ్యాపారులకు ఆటుపోట్లు తప్పవు. ఉపాధ్యాయులకు ఒత్తిడి, చికా కులు అధికమవుతాయి. స్త్రీలు ఇతరులతో మితంగా సంభాషించటం క్షేమదాయకం. ఉద్యోగస్తులకు అధికారుల నుండి ఒత్తిడి, పనిభారం అధికమవుతాయి.

c **మిథునం :** వస్త్ర వ్యాపారులు పనివారలను ఓ కంట కనిపెట్టుకుని ఉండటం శ్రేయస్కరం. ఏ విషయంలోను ఇతరులపై ఆధారపడక స్వయంకృషినే నమ్ముకోవడం మంచిది. ప్రేమికులకు పెద్దల నుండి వ్యతిరేకత, ఇతర్రతా చికాకులు అధికమవుతాయి.

d **కర్కాటకం :** మీ సంతానం పరీక్షల పట్ల శ్రద్ధ వహిస్తారు. ఆడిటర్లకు ఒత్తిడి, కాంట్రాక్టర్లకు లాభదాయకం. ఏ విషయంలోను నిరుత్సాహం చెందక అంతా మంచికేనని సర్దుకుపోవటం శ్రేయస్కరం. ఎల్.ఐ.సి పోస్టల్ ఏజెంట్లకు ఒత్తిడి, స్పెక్యులేషన్ రంగాల వారికి చికాకులు తప్పవు. బంధువుల మధ్య సయోధ్య నెలకొంటుంది.

e **సింహం :** విద్యార్థులకు ఏకాగ్రత వల్ల అభివృద్ధి పొంద గలుగు తారు. కొత్త సమస్యలు తలెత్తె అవకాశం ఉంది. మెళుకువ వహించండి. మీ మాటకు సంఘంలోనూ, కుటుంబములోనూ ఆమోదం లభిస్తుంది. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచిది కాదని గమనించండి. డాక్టర్లు శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తిచేస్తారు.

f **కన్య :** స్త్రీలతో సంభాషించునపుడు సంయమనం పాటించండి. విద్యార్థినులు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండటం మంచిది. కోర్టు వ్యవహారాల్లో ప్లీడర్లకు ఏకాగ్రత ముఖ్యం. గృహమునకు కావలసిన వస్తువులను కొనుగోలు చేస్తారు. స్టాక్ మార్కెట్ రంగాల వారి అంచనాలు తలకిందులవుతాయి. ప్రముఖులను కలుసుకుంటారు

g **తుల :** కాంట్రాక్టర్లకు రావలసిన ధనం అందడంతో నిర్మాణ పనులు వేగవంతమవుతాయి. ఎదుటివారితో ఎలా మాట్లాడినా తప్పుగానే భావిస్తారు. విద్యార్థులకు చదువుతో పాటు ఇతర్రతా ప్రోత్సాహకాలు లభిస్తాయి. ఇతరులకు వాహనం ఇచ్చేటపుడు లౌక్యం పాటించండి.

h **వృశ్చికం :** ఎదుటివారి విషయాలలో జోక్యం చేసుకోవటం వల్ల మాటపడక తప్పదు. స్త్రీలు గత కొంత కాలంగా అనుభవిస్తున్న సమస్యలు పరిష్కారం కాగలవు. పచారీ, ఫ్యాన్సీ, హోటల్, తినుబండారాలు, క్యాటరింగ్ పనివారలకు పురోభివృద్ధి. ఉద్యోగస్తులు ఒత్తిళ్ళకు లొంగకుండా స్థిరచిత్తంతో వ్యవహరించవలసి ఉంటుంది. i

**ధనుస్సు :** కొంతమంది మీ నుండి ధనసహాయం ఆశించవచ్చు. వైద్యులకు చురుకు ధనం, ఆడిటర్లకు ఒత్తిడి, లాయర్లకు కలిసివచ్చే కాలం. ఉద్యోగ రీత్యా దూర ప్రయాణాలు చేస్తారు. గృహంలో మార్పులు, చేర్పులకై చేయు యత్నాలు ఫలిస్తాయి.

j **మకరం :** ఉపాధ్యాయులకు ఒత్తిడి, అక్కౌంట్స్ రంగాల వారికి పనిభారం తప్పవు. స్త్రీలకు శ్రమాధిక్యత, మానసికాందోళనల వల్ల ఆరోగ్యము మందగిస్తుంది. చిన్నతరహా, కుటీర పరిశ్రమల వారికి ప్రోత్సాహకరం.ప్రముఖులను కలుసుకుంటారు.

k **కుంభం :** స్త్రీలకు పరిచయాలు, వ్యాపకాలు అధికమవు తాయి. ఉద్యోగస్తుల తొందరపాటు చర్యలు, నిర్లక్ష్యం వల్ల కొత్త సమస్య లెదుర్కోవలసి వస్తుంది. పత్రిక రంగాల్లో వారు, రచయితలు ఆశించే మర్పులకోసం కొంత కాలం వేచియుండక తప్పదు.

L **మీనం :** బ్యాంకు వ్యవహారాలు, ప్రయాణాల్లో మెలకువ వహించండి. ఎదుటి వారితో సంభాషించేటపుడు మెలకువ వహించండి. రాజకీయనాయకుల కదలికలపై విద్రోహులు కన్నేసిన విషయం గమనించండి.

# కొమురెల్లి మల్లన్నకు..కోటి దండాలు!





నడుముకు గజ్జెలు, తలపై బోనం, చేతిలో వీరగల్లు... పరమ శివుడే అణువణువూ నిండిపోయిన పారవశ్యంతో వూగిపోయే శివసత్తుల సందడి...ముగ్గుపట్నం వేసి, ముడుపులు చెల్లించి కోర్కెలు తీర్చమంటూ చేతులు జోడించే శివభక్తుల కోలాహలం...మార్గశిరం మొదలు ఫాల్గుణ మాసం దాకా... మూడు నెలల మహాజాతరకు వరంగల్ జిల్లాలోని కొమురవెల్లి ముస్తాబైంది.వరంగల్ జిల్లా చేర్యాల మండలంలో వెలసిన కొమురవెల్లి మల్లికార్జునుడు కొమురెల్లి మల్లన్నగా సుప్రసిద్ధుడు.

ఒక్క తెలంగాణకే కాదు ఇటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర అటు కర్ణాటక, ఒడిషా రాష్ట్రాల ప్రజలకూ కొంగుబంగారమై అలరారుతున్నాడు. మార్గశిర మాసపు మొదటి ఆదివారం నుంచి దక్షిణభారత దేశంలోనే అతి పెద్ద ఉత్సవాల్లో ఒకటైన కొమురవెల్లి జాతర ఆరంభమౌతుంది. ఆ మాసపు చివరి ఆదివారం (జనవరి 3) మల్లికార్జునుడి కళ్యాణం మహా వైభవంగా జరుపుతారు. వేలకొద్దీ భక్తులు ఆ రోజు స్వామివారిని దర్శించుకుంటారు. గతేడాది తెలంగాణ ముఖ్యమంత్రి ప్రభుత్వం తరఫున స్వామి వార్లకు పట్టుబట్టలు సమర్పించడంతో వేడుక మరింత ప్రాధాన్యం సంతరించుకుంది.

### అది కుమారవెలి

కొమురవెల్లి గ్రామాన్ని ఒకప్పుడు కుమారవెల్లిగా పిలిచేవారట. ఆ పేరు రాను రానూ కొమురవెల్లిగా మారిందని స్థానికులు చెబుతారు. ఈ ఆలయం దాదాపు 600 సంవత్సరాలకు పూర్వం నుంచే ఉంది. పాతికేళ్ల క్రితం ఆలయ సమీపంలో మొఘల్ చక్రవర్తి హుమయూన్ కాలంలోని నాణేలు దొరికాయి. దీన్ని బట్టి హుమయూన్ కాలం కంటే ముందు నుంచే ఈ ఆలయం ప్రసిద్ధమన్న విషయం తెలుస్తోంది. ఈ ఆలయాన్ని ఏ రాజులూ నిర్మించలేదనీ, అక్కడ ధ్వజ స్తంభం, రాజ శాసనాలూ లేక పోవడమే స్వామి ఇక్కడ స్వయంగా వెలిశాడనటానికి నిదర్శనాలనీ పూజారులు చెబుతారు. ఖండోబా ఆలయ పూజారికి స్వామి కలలో కనిపించి కొమురవెల్లిలోని పర్వత గుహలో వెలిశానని చెప్పడంతో, ఆ పూజారి ఇక్కడికి వచ్చాడనీ, అక్కడ నిజంగానే శివలింగం ఉండటంతో పూజలు చేయడం మొదలు పెట్టాడనీ కథనం. కొన్నాళ్లకు ఆ శివలింగంపై పుట్ట పెరిగిందనీ, ఆ పుట్ట మట్టితోనే ఖండోబా స్వామి రూపంలోని విగ్రహాన్ని తయారు చేశారనీ ఆలయ అర్చకులు చెబుతారు. త్రిపురాసుర సంహారానికి ప్రతీకగా స్వామివారి పాదాల దగ్గర ముగ్గురు రాక్షసుల తలలుంటాయి. శివుడికి గంగా, పార్వతుల్లా ఇక్కడి స్వామికి బలిజ మేడలమ్మ, గొల్ల కేతమ్మ అనే ఇద్దరు భార్యలున్నారు.

మార్గశిర మాసపు చివరి ఆదివారం జరిగే కల్యాణం ఓ ప్రత్యేక ఘట్టం. భక్తసందోహం నడుమ అచ్చంగా మనుషుల పెళ్లి జరిగినట్టే శివకల్యాణమూ జరుగుతుంది. ఇక్కడ స్వామి వారి కల్యాణం చేసే అర్చకులు రెండు వంశాలకు చెందిన వారున్నారు. మహదేవుని వంశంవారు అమ్మవార్ల తరఫున కన్యాదానం చేయగా, పడిగన్న వంశంవారు స్వామి తరఫు వారిగా ఉండి కల్యాణ క్రతువును సందడిగా నిర్వహిస్తారు.

### ప్రత్యేకతలు...

ఇక్కడి ఒళ్లు బండమీద చేతులు ఆన్చి మొక్కుకుంటే మంచి జరుగుతుందని భక్తులు నమ్ముతారు. చుక్కలాది పర్వతం సూర్మాను గుండుగా పిలిచే రెండు పెద్ద రాళ్లను ఎక్కడం శుభప్రదంగా భావిస్తారు. ఆలయానికి సమీపంలో ఆంజనేయ, వీరభద్ర, రేణుక ఎల్లమ్మ, కొండపోచమ్మ దేవాలయాలున్నాయి. దేవాలయ ప్రాంగణంలో ఉండే గంగరేణి చెట్టునూ భక్తితో పూజిస్తారు.

# నేను సైతం ఛారిటబుల్ పౌండేషన్ ఆధ్వర్యంలో వినికిడి యంత్రాలు పంపిణీ


వినికిడి యంత్రాలు అందజేసిన శివప్రసాద్

కొయ్యూరు (విజయభాను న్యూస్) : కొయ్యూరు మండలం శరభన్నపాలెం, వెలగలపాలెం, గొలుగొండ మండలం కేడిపేట గ్రామాలకు చెందిన ముగ్గురు వినికిడి సమస్యతో బాధపడుతున్న వారికి నేను సైతం చారిటబుల్ పౌండేషన్ వ్యవస్థాఫకులు శివప్రసాద్ వినికిడి యంత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమలో నేను సైతం చారిటబుల్ డైరెక్టర్ పంచాడ శ్రీరామ్మూర్తి పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగజీవన్ రామ్ జయంతి



సబ్బవరం (విజయభాను న్యూస్) : అంతకాపల్లి గ్రామం లో డా. బాబు జగజీవన్ రామ్ 115వ జయంతి కార్యక్రమం పెందుర్తి నియోజకవర్గం ఇంచార్జి గొటివాడ సామ్రాట్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. కార్యక్రమం లో బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఆయన జీవిత చరిత్ర మీద నిర్వహించిన వ్యాస రచన పోటిల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు. నీటిపల్లి గంగరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో దువ్వు దుర్గాలు, గొటివాడ సన్యాసి, కొమ్ము కనకరాజు, ఇండుగుబిల్లి దేముడు బాబు, కొమ్ము కోటి,ఇండుగుబిల్లి గోపి, నీటిపల్లి ముత్యాలు, మారేడుబుడి కోటి, గంట్యాడ రాజు, మాలిబాబు, మహేష్, గణేష్, నిమిడితల్లి చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌సి కోలనీలో కీర్తిశేషులు బాబూ జగ్జీవన్ రామ్ జన్మదిన వేడుకలు



అక్కయ్యపాలెం (విజయభాను న్యూస్ ): దొండపర్తి, ఎస్. సి. కోలనీ నందు గల కీర్తిశేషులు బాబూ జగ్జీవన్ రామ్ 115వ జన్మదిన వేడుకలు శ్రీ విఘ్నేశ్వర సేవా సంఘము అధ్యక్షుడు గంట్యాడ వెంకటరమణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా 27వ వార్డ్ స్థానిక కార్పొరేటర్ గొలగాని వీరారావు బుజ్జి పాల్గొని ముందుగా బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.తర్వాత బడికి వెళ్లే చిన్నారులకు నోట్ పుస్తకాలు, పెన్సిళ్లు, పెన్నులు మిఠాయిలు సంఘసభ్యులు కార్పొరేటర్ చేతులు మీదుగా పంచిపెట్టారు. అనంతరం కార్పొరేటర్ వీరారావు బుజ్జి మాట్లాడుతూ ఎంతో ఉన్నతమైన ఆశయాలతో జీవించిన బాబూ జగ్జీవన్ రామ్ 30 ఏళ్ల పాటు బీహార్ రాష్ట్రమంత్రిగా, కేంద్రమంత్రి గాను, ఉపప్రదాని గాను అనేక పదవులు అలంకరించి పదవికే వన్నె తెచ్చిన మహానుభావుడు అని, ఆయన అడుగుజాడల్లో సంఘసభ్యులు నిత్యం సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రతియేటా క్రమం తప్పకుండా జయంతి, వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉంటుంది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో 27వ వార్డ్ టీడీపీ అధ్యక్షుడు అల్లూరి సత్యనారాయణ రెడ్డి, లక్ష్మిశివప్రసాద్, గంట్యాడ అప్పారావు, టెకెటి లలిత్ కుమార్, రామలక్ష్మణులు, మచ్చ కనకారావు, గురునాధరావు తదితరులు పాల్గొన్నారు.

# బొట్టవానిపాలెం టు ఎన్టీపీసీ రోడ్డుకు మహర్ధశ

## ఎమ్మెల్యే అధీప్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన పల్లా



పరవాడ (విజయభాను న్యూస్) : అన్నంరెడ్డి అధీప్ రాజ్ చొరవతో రావాడ శివారు బొట్టవానిపాలెం గ్రామం నుండి ఎన్టీపిసీ గేటు వరకు ప్రభుత్వం బిటి రోడ్డుని 1.80 కోట్లు రూపాయాలుతో మంజూరు చేసిందని పంచాయితీ రాజ్ డీఈ జి.సత్యనారాయణ మూర్తి చెప్పారు అని రావాడ వైసిపి సినియర్ సినియర్ నాయకులు పల్లా గోవింద్ తెలిపారు.ఈ రోడ్డు వేయడం వలన బొట్టవానిపాలెం, రావాడ, కొత్తవెన్నెలపాలెం, ధర్మరాయుడుపేట గ్రామ ప్రజలకు సౌకర్యంగా ఉంటుంది అని దీనివలన ఈరహదారికి మహర్ధశ కలిగింది అని ఈసందర్భంగా పల్లా గోవింద్ తెలిపారు. రావాడ గ్రామ పంచాయితీ ప్రజల తరపున ఎమ్మెల్యే అధీప్‌రాజ్ కి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

## ఆంధ్రప్రదేశ్ గృహనిర్మాణ శాఖ మంత్రి చెరుకువాడ శ్రీ రంగనాథ రాజు BLC-PMAY(U) లబ్ధిదారులకు IIFL గృహ రుణ మంజూరు లేఖలు పంపిణీ కార్యక్రమం

విశాఖపట్నం: భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న డిజిటల్-ఫస్ట్ హెూమ్ ఫైనాన్స్ కంపెనీ %××ఖీూ ఎఖీూ, దీూజ-ూపీహ్(ఖ%) (బెనిఫిషియరీ లెడ్ కన్‌స్ట్రక్షన్-ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన -అర్బన్) లబ్ధిదారులకు, కుటుంబాలకు గృహాల సమస్య పరిష్కారానికి మంజూరు లేఖలను పంపిణీ చేసింది. హెూమ్ లోన్ మంజూరు పత్రాలను గౌరవనీయులైన ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీ చెరుకువాడ శ్రీ రంగనాథ రాజు అందజేసారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణా రాష్ట్రాల్లో మార్చి 31, 2022 వరకు రూ. 4,400 కోట్లకు పైగా పంపిణీ చేసింది. ఆంధ్రప్రదేశ్ గృహనిర్మాణ మంత్రిత్వ శాఖ నిర్వహించిన సమావేశంలో గృహ రుణ మంజూరు లేఖలను అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం గృహాల సమస్యను పరిష్కరిస్తున్న వివిధ కార్యక్రమాల గురించి మరియు కి సంబంధించిన ప్రోత్సాహకాల గురించి లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముందు ప్రతినిధులు కవిటి, ఆచంట, పెనుగొండ, మార్టేరు నాలుగు గ్రామాలను సందర్శించి ప్రయోజనాలను వివరించి, సరైన డాక్యుమెంటేషన్‌పై అవగాహన కల్పించారు. కింద రూ. 3 లక్షల వరకు రుణం ఇవ్వడం మరియు ఆర్థిక చేరిక ద్వారా లబ్ధిదారులకు మద్దతునిస్తుంది.

# అస్తవ్యస్త విధానాలతో అప్పుల ఊబిలోకి రాష్ట్రం

## టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు

భీమునిపట్నం (విజయభాను న్యూస్ ):అప్పులు చేస్తేనేగాని పరిపాలన సాగదు అన్నట్లు తయారయింది ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాష్ట%శీ% పరిస్థితి అని టి డి పి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు.స్థానిక టి డి పి. కార్యాలయంలో గంటా నూకరాజు మాట్లాడుతూ. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సంక్షోభం దిశగా పయనిస్తుందని అన్నారు. అప్పులు చేస్తేనే గాని పూట గడవదు అన్నట్లు రాష్ట్రం దివాళా దిశగా ఉందని అన్నారు. అప్పులు అభివృద్ధి కోసం చేయాలని, అప్పులు తీర్చడానికి, వడ్డీలు కట్టడానికి మరలమరలా అప్పులు చేయవలసి వస్తుందని అన్నారు. ప్రస్తుతం శ్రీలంకలో ఉండే ఆర్థిక సంక్షోభం పరిస్థితులే నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా ఉన్నాయని గంటా నూకరాజు అన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేయడం తప్పు కాదని, ఆదాయ వనరులు సమకూర్చే మార్గాలు అన్వేషించకుండా కేవలం అప్పులు మీద ఆధారపడి పాలన చేయడం రాష్ట్రానికి మంచిది కాదని అన్నారు. అస్తవ్యస్త విధానాలతో రాష్ట్రం అప్పుల ఊబిలోకి వెళుతుందని అన్నారు. స్థోమతకు మించి అప్పులు చేయడం, ఒక అప్పు తీర్చడం కోసం మరొక అప్పు చేయడం, పెట్టుబడులపై దృష్టి పెట్టక పోవడం, దశదిశ లేని అస్తవ్యస్త పాలన కారణంగా రాష్ట్రానికి ఈ పరిస్థితి దాపురించిందని గంటా నూకరాజు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధికి నిధులు ఎలా సమకూర్చుతారని ప్రశ్నించారు. తలకు మించిన అప్పులు చేసి రాష్ట్ర ప్రజల నెత్తిన పెనుభారం మోపవలసి వస్తుందని గంటా నూకరాజు అన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన ఈ మూడేళ్ళలో ఒక్క కొత్త కంపెనీ రాష్ట్రానికి రాలేదని, అన్నారు. అలాంటప్పుడు రాష్ట్రానికి ఆదాయం ఎక్కడ నుండి తెస్తారని గంటా నూకరాజు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గొప్పలకు పోయి ఆదాయ వనరులు సమకూర్చకుండా రాష్ట్రాన్ని దివాళా తీయకుండా పాలకులు ముందు చూపుతో, సమన్వయంతో ఆలోచించాలని గంటా నూకరాజు హితవుపలికారు.

# బాబు జగ్జీవన్ రామ్ కు ఘనంగా నివాళులు



ములగాడ (విజయభాను న్యూస్ ): బాబు జగ్జీవన్ రామ్ 114 వ జయంతి సందర్భంగా మంగళవారం మల్కాపురం ప్రకాష్ నగర్ ఏడు గుళ్ళు వద్ద తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోరిబిల్లిరాము ఆధ్వర్యంలో బాబుజగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు ఉరు కూటి డేవిడ్ రాజు పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ కు ఘనంగా నివాళులు అర్పించి ప్రసంగిస్తూ ఆయన జీవితం మనందరికీ ఆదర్శం అని ఆయన చేసిన సేవలు కొని యాడారు. ఈ కార్యక్రమంలో హానక్ జోసఫ్, జాన్ కృపారావు, చైతన్య కుమార్, శ్రీధర్,ఆది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌డిఓ కార్యాలయం రాకతో ప్రతిష్ట పెరిగిన భీమిలి

## 3 నియోజకవర్గాలు, 5మండలాలతో విస్తరించిన భీమలి



భీమునిపట్నం (విజయభాను న్యూస్ ): రాష్ట్రం లో జిల్లాల పునర్వ్యవస్థికరణ జరిగిన నేపాథ్యంలో రాష్ట్రం లో అతి చిన్న జిల్లాగా విశాఖ అవతరించినప్పటికీ, ఆర్ డి ఓ కార్యాలయం ఏర్పాటుతో భీమిలీ ప్రతిష్ట మాత్రం పెరిగింది.ఆర్ డి ఓ కార్యాలయ పరిధిలో భీమిలి, విశాఖ తూర్పు, విశాఖ ఉత్తర నియోజక వర్గాలతో పాటు, భీమిలీ, పద్మనాభం, ఆనందపురం, విశాఖ రూరల్, సీతమ్మధార మండలాలు భీమిలీ ఆర్ డి ఓ కార్యాలయం పరిధిలో చేరాయి.దీనితో భీమిలీ పరిధి విస్తరించింది. పెన్షన్ దారులు : ఆర్ డి ఓ కార్యాలయం పరిధిలో మొత్తం వృద్దాప్య పెన్షన్ లు- 28995, వితంతు పెన్షన్లు -20873, ఒంటరి మహిళ-8765, పి డబ్ల్యూ డి పెన్షన్లు ం 6805, చేనేత -100, కల్లు గీత -459, అభయ హస్తం -671, ఆరోగ్య పెన్షన్ ( కిడ్నీ, హెచ్ ఐ వి )515, కళాకారులు -24, మత్స్యకార ం 1344, చెప్పులు కుట్టేవారు -874 మంది పెన్షన్లు పొందుతున్నారు. స్వయం సహాయక గ్రూప్ లు 7528, సభ్యులు 79453 మంది. విద్య : ప్రభుత్వ ప్రాధమిక పాఠశాలలు -388, ప్రాధమికోన్నత పాఠశాలలు -126, ఉన్నత పాఠశాలలు 324, జూనియర్ కళాశాలలు -86, డిగ్రీ కళాశాలలు 19, ఇంజనీరింగ్ కళాశాలలు -18, వైద్య కళాశాలలు :7. వైద్యం : ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలు -20, సబ్ సెంటర్స్ -52, యు హెచ్ సి లు -25, ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాశాలలు -5, 108 వాహనాలు -29 ఉన్నాయి. సమస్యల సత్వర పరిష్కారంకు కృషి - ఆర్ డి ఓ భాస్కర రెడ్డి : తన కార్యాలయ పరిధిలో మొదట సమస్య లను గుర్తించి తహసీల్దారులు, అధికారుల సహకారంతో పరిష్కారంకు కృషి చేస్తానని ఆర్ డి ఓ ఎస్ భాస్కరరెడ్డి స్పష్టం చేసారు. తన కార్యాలయం లో ప్రస్తుతం సీని యర్ సహాయకులు వెంకటేష్, నాగేశ్వరరావు లు విధులు నిర్వర్తిస్తున్నారని, త్వరలో ఇక్కడ పూర్తి స్థాయి సిబ్బంది రాగలదని ఆయన అన్నారు. త్వరితగతిన భూ సమస్యల పరిష్కారం - తహసీల్దారు ఈశ్వరరావు : భీమిలి లో ఆర్ డి ఓ కార్యాలయం ఏర్పాటు కావడం తో పలు భూ సమస్యలు త్వరితగతిన పరిష్కారం కాగలవని భీమిలీ తహసీల్దారు కె ఈ ఈశ్వరరావు అన్నారు.

# టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



అన్నవరం (విజయభాను న్యూస్) : కాకినాడ జిల్లా అన్నవరం లో డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ 115వ జయంతి సందర్భంగా స్థానిక మాదిగ పేట లో గల బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహానికి అన్నవరం తెలుగుదేశం పార్టీ నాయకులు పూలమాలలతో నివాళులర్పించారు.ఈ సందర్భంగా కాకినాడ పార్లమెంట్ మెయిన్ కమిటీ కార్యదర్శి సరమర్ల.మధు బాబు మాట్లాడుతూ....

బాబు జగజ్జీవన్ రామ్ అంటరాని కులంలో పుట్టి భారతదేశంలో అత్యున్నత మైన రాజకీయ పదవులు చేపట్టిన ఘనుడు గా పేరుగాంచాడు అని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కల్పించిన హక్కులతో పదవులు చేపట్టిన వ్యక్తిగా చరిత్రలో నిలిచి పోయారని కొనియాడారు.ఈ కార్య క్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నవరం మాజీ సర్పంచ్ మెరపల. నరసయ్య, న్యాయవాది రాయి. శ్రీనివాసరావు,బండారు .సురేష్, కడుపుకట్ల.కృష్ణ. అమలాపురం. సత్తిబాబు, చిటికెరెడ్డి.శ్రీను,సిద్ధ. బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ నిధులు స్వాహా తో సర్పంచ్‌లు భిక్షాటన



అల్లూరి జిల్లా.పాడేరు:(విజయభాను) మండల కేంద్రంలో రాష్ట్రవ్యాప్తంగా సర్పంచ్ నిధులు స్వాహాపై సర్పంచులు, మంగళవారం పట్నం లో భిక్షటన కార్యక్రమం నిర్వహించారు .ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం దోపిడీ రాజ్యం దొంగల రాజ్యం అంటూ నినాదాలు చేసారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 4వ, 5వ ఫైనాన్స్ జనరల్ ఫండ్ నిధులు ప్రభుత్వం జమ చేసుకోవడం రాజ్యాంగ విరుద్ధమని పంచాయతీ తీర్మానం లేకుండా నిధులు బదిలీ చేయడం చట్టరీత్యా నేరమని అన్నారు.ఈ కార్యక్రమం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయతీరాజ్ సాంబార్ ఉపాధ్యక్షులు బొర్ర.నాగరాజు ,ఎం వీవీ ప్రసాద్,(మాజీ జీసీసీ చైర్మన్ ) కొట్టగుల్లి. సుబ్బారావు,అధికారప్రాతినిధి ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ కొట్టగుల్లి. ఉషారాణి, బాకూరు సర్పంచ్ బాకూరు. వెంకటరమణ, అందిభ సర్పంచ్ తామర్ల. సూర్యనారాయణ , బి. బొడ్డపుట్ సర్పంచ్.పాడి. అచ్చమ్మ , మాకాడ. బాలరాజు,కొయ్యూరు సర్పంచ్, సోమలి. సత్యవతి, తాడే పుట్టు సర్పంచ్,కంబిడి. సరోజ కుమారి , లోత. భీమరాజు,గాడి. శ్రీరామ్ మూర్తి ,ఉండా. నాగేశ్వరావు, చెన్నారెడ్డి , గోవింద్, మొట్టడం అశోక్, కే.కనకరావు,లింగేటి.శంకర్, లోత. రమణ తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మపాలెంలో శరవేగంగా అభివృద్ధి పనులను పర్యవేక్షించిన సర్పంచ్ డా.చింతకాయల



**పరవాడ (విజయభాను న్యూస్)** : ముత్యాలమ్మ పాలెం గ్రామపంచాయతీ లో పెందుర్తి శాసనసభ్యులు శ్రీ అన్నంరెడ్డి అదీప్ రాజ్ గారి నాయకత్వంలో గ్రామ సర్పంచ్ చింతకాయల సుజాత ముత్యాలు పర్యవేక్షణలో ముత్యాలమ్మ పాలెం గ్రామంలో 17,50,000/ పదిహేడు లక్షల యాభై వేల రూపాయలు నిధులతో విలేజ్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నిర్మాణ పనులు శరవేగంగా పూర్తి చేయడం జరుగుతున్నాయి .ఈ య్నొక్క కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ చాంబర్ ఉపాధ్యక్షుడు మాజీ సర్పంచ్ డా.చింతకాయల ముత్యాలు,మండల కో ఆప్షన్ మెంబరు మైలపల్లి అప్పన్న,ఏ.ఇ.రామారావు,వర్క్ ఇన్స్పెక్టర్ రాము,ఇంజనీరింగ్ అసిస్టెంట్ దిలీప్,ఉప సర్పంచ్ సురాడ నూకమ్మ పెంట్టయ్య, మాజీ ఎంపిటీసి చింతకాయల అమ్మోరు తదితరులు పాల్గొన్నారు.

# వాడవాడలా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**- గిడుతూరు లో విగ్రహావిష్కరణ లో పాల్గొన్న ఎమ్మెల్యే**

**- మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ ఆదిలక్ష్మి కమిషనర్ కనకారావు**



నర్సీపట్నం (విజయభాను న్యూస్): దివంగత మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర సమర యోధుడు, భారత రాజ్యాంగ అమలుకై బాటలు వేసిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు నర్సీపట్నం పరిధిలో ఘనంగా నిర్వహించారు. మాకవరపాలెం మండలం గిడుతూరులో ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ హాజరై విగ్రహావిష్కరణ కావించారు. నర్సీపట్నం మున్సిపాలిటీలో చైర్పర్సన్ ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలలు వేశారు. పట్టణంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, గొలుగొండ మండలం లో ఎంపీపీ మణికుమారి, జడ్పిటిసి సుర్ల వెంకటగిరి బాబు తదితరులు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలో కాంగ్రెస్ నాయకులు మీసాల సుబ్బన్న ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ రాజ్యాధికారం దిశగా దళితులు ఐక్యంగా పని చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాకవరపాలెం మండల ఎంపిపి రుత్తల సత్యనారాయణ, పార్టీ అధ్యక్షులు వాసు, హరిబాబు, డైరీ సూర్యనారాయణ, మున్సిపాలిటీలో కమీషనర్ కనకారావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మళ్ళ గణేష్, కౌన్సిలర్ బేతిరెడ్డి రత్నం, కౌన్సిల్ సభ్యులు రోజా, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు ఆరుగొళ్ళు రాజబాబు, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ యమ్ అప్పలరాజు, దళిత సంఘాల నాయకులు యాదగిరి దాసు, సచివాలయ సిబ్బంది హౌసింగ్ ఏఈ తదితరులు పాల్గొన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ సహాయ అధికారిణి ఎం శ్యామల ఆధ్వర్యంలో తమ కార్యాలయంలోనూ... వసతిగృహాల్లోనూ ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.



# జగన్మోహన్‌రెడ్డి మూడేళ్ల పాలనలో మోసాలే

**- గిరిజన ప్రాంతంలో ఎక్కడ అభివృద్ధి లేదు - క్రిస్టియన్ సోదరులకు మోసం చేసిన జగన్**

**- చంద్రబాబుతోనే ఈ రాష్ట్రం అభివృద్ధి సాధ్యం -బండారు సత్యనారాయణమూర్తి**





అల్లూరి జిల్లా.పాడేరు:(విజయభాను) : జగన్మోహన్ రేడ్డి మూడేళ్ల వైసీపీ ప్రభుత్వ పాలనలో ఎక్కడ అభివృద్ధి చేయలేదని,ప్రతి దానిపై మోసాలే చేసుకుంటూ వస్తున్నారని బండారు సత్యనారాయణ అన్నారు. మంగళవారం పాడేరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి అధ్యక్షతన పాడేరు నియోజకవర్గం స్థాయి క్లస్టర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ మంత్రివర్యులు బండారు సత్యనారాయణ మూర్తి,మాజీ ఎమ్మెల్సీ, అనకాపల్లి జిల్లా ఇంచార్జ్ నాగ జగదీష్ రావు, రాష్ట్ర కార్యదర్శి, పాడేరు నియోజకవర్గం అబ్జర్వర్ ,ఎల్, కృష్ణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండారు సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ విధానాలతో ఆంధ్రప్రదేశ్ కూడా శ్రీలంక మాదిరిగా ఆర్థిక సంక్షోభంలో చిక్కుకొనే ప్రమాదముందని, ప్రభుత్వ విధానాలతో ఏపీ తీవ్ర సంక్షోభం దిశగా ప్రయాణిస్తుందన్నారు. ఇసుక,మద్యం దోపిడి నిత్యావసరాల భారం వెనక జగన్ దోపిడీ ఉందన్న వాస్తవాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. విపరీతంగా అప్పులు చేస్తున్న ప్రభుత్వం ఆ అప్పులు తీర్చడం కోసం ప్రజలపై పెద్దఎత్తున పన్నుల భారం మోపుతోందని, కరెంటు కోతలకు పెరిగిన కరెంటు బిల్లు లకు జగన్ సమాధానం చెప్పాలన్నారు. అమ్మఒడి, చేయూత అంటూ ప్రజలకు మోసం చేస్తున్నారనన్నారు. గిరిజన ప్రాంతంలో ఎక్కడ ఎటువంటి అభివృద్ధి చేయలేదని ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లిస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. చంద్రబాబు నాయుడు హయాంలోనే గిరిజన ప్రాంతంలో రోడ్డులు, మంచి నీరు, సీసీ రోడ్లు, అభివృద్ధి దిశలో గిరిజన ప్రాంతంలో చేశామన్నారు. ఈ మూడేళ్ల పాలనలో జగన్మోహన్ రెడ్డి ఇ ఎక్కడ అభివృద్ధి చేశారో చూపించాలన్నారు. ఎన్ ఆర్ జి ఎస్, హాస్టల్ వార్డెన్ బిల్లులు, పంచాయతీ సర్పంచ్ డబ్బులు కూడా లాక్కున్న ప్రభుత్వం ఈ వైసీపీ ప్రభుత్వమని అన్నారు. ఎక్కడ చూసినా అవినీతి అక్రమాలు తప్ప ఎక్కడ ప్రజాసమస్యలు పరిష్కారం చేసినట్లుగా కనిపించలేదన్నారు. క్రిస్టియన్ సోదరులకు నమ్మించి ఓట్లు వేయించుకున్న జగన్ క్రిస్టియన్ సోదరులకు తీవ్రమైన అన్యాయం చేశారని మండిపడ్డారు. ఈ వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అవినీతి అక్రమాలను ప్రజల వద్దకు తీసుకెళ్ళి వచ్చే ఎన్నికల్లో ఈ నియోజకవర్గం లో టిడిపి జెండా ఎగురవేసి చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రి చేయడానికి కార్యకర్తలంతా ఓ సైనికుల్లా పనిచేయాలని ఆయన కార్యకర్తలను పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో...

మాజీ మంత్రి మణికుమారి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి లు,ఎం వి వి ప్రసాద్, బొర్రా నాగరాజు, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి బొర్రా, విజయరాణి, మాజీ జెడ్పి చైర్ పర్సన్ వంజంగి కాంతమ్మ, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి కోడా వెంకట సురేష్ కుమార్, సల్లంగి లక్ష్మీన్ రావు, అరకు పార్లమెంటరీ కార్యదర్శి జ్ఞానేశ్వరి, అరుకు మహిళా కార్యదర్శి గబ్బడి శాంతి కుమారి, రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు సోమేలి, చిట్టిబాబు , అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి గంగ పూజారి శివకుమార్ ,జి మాడుగుల మండల మాజీ మండల ఉప అధ్యక్షుడు పాటి బింబాబు, కొట్టగూల్లి సుబ్బారావు, ఐదు మండలాల మండల అధ్యక్షులు సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 115 వ జయంతి వేడుకలు



అన్నవరం (విజయభాను న్యూస్) : కాకినాడ జిల్లా అన్నవరం గ్రామంలో స్థానిక రైల్వే స్టేషన్ రోడ్డు దగ్గర ఎస్సీ మాదిగ పేట లో ఉన్నటువంటి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్,డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహాలు వద్ద భారతదేశం మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్115 వ జయంతి సందర్భంగా డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహనికి మరియు డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి పలివెల.సతీష్ అధ్యక్ష వహించి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకుని ప్రముఖుల సమక్షంలో కేక్ కట్ చేసారు.ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన స్థానిక ఎస్సై శోభన్ కుమార్ భారతదేశం మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చేసిన పదవుల గురించి మాట్లాడుతూ ప్రజల కోసమే పుట్టిన మనిషి డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ అని ఆయన 27 సంవత్సరాల వయసులో బీహార్ రాష్ట్రంలో ఎమ్మెల్యే గా గెలుపొందారని,అలాగే కేంద్రంలో మంత్రిగా కార్మిక శాఖ,రక్షణ శాఖ వంటి అనేక శాఖల చేపట్టారని,దళిత కుటుంబంలో పుట్టి మొట్టమొదటి మాజీ ఉప ప్రధాని గా చేసిన ఘనత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కు దక్కిందని కొనియాడారు.అదేవిధంగా అడిషనల్ ఎస్సై అజయ్ బాబు,స్థానిక గ్రామ సర్పంచ్ శెట్టిబత్తుల.కుమార్ రాజా మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్,డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ దళితులకు రెండు కళ్ళు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో శంఖవరం మండలం వైస్ ఎంపీపీ ధారా. వెంకటరమణ,ఎంపిటిసి దడాల. సతీష్,స్థానిక గ్రామ వైస్ ప్రెసిడెంట్ బొబ్బిలి.వెంకన్న బాబు, ఇండుగపల్లి. నూకరాజు,స్థానిక వైసీపీ నాయకులు కొండపల్లి.అప్పారావు,వీర్ల. సూరిబాబు,బొమ్మిడి సత్తిబాబు,పలివెల.కొండల రావు,గంపల.లోవరాజు, గంపల.రాజేష్,వార్డు మెంబర్లు పలివెల.లోవరాజు పలివెల. కామరాజు మరియు మాదిగ పేట సభ్యులు,అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాబు జగజ్జివన్ రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రధానోపాధ్యాయులు



సబ్బవరం (విజయభాను న్యూస్): స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో డా. బాబూ జగజ్జీవన్ రామ్ 115వ జయంతి వేడకలు ప్రధానోపాధ్యాయులు యస్ అప్పలరాజు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి పోరాడిన యోధుడు మాజి ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ అని,దళితులు ఇతర వర్గాల కోసం పార్లమెంట్ లో కృషి చేసి, చరిత్రలో నిలిచిన నాయకుడని, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత నెహ్రూ క్యాబినెట్ లో అంత్యంత పిన్నవయస్కుడిగా మంత్రి పదవి పొందిన వ్యక్తి బాబూ జగ్జీవన్ రామ్ అన్నారు కేంద్రంలో మొదటిసారి కార్మిక మంత్రిగా వ్యవసాయ, రవాణ మరియు కమ్యునికేషన్ల, రక్షణ శాఖల మంత్రిగా భాద్యతలు నిర్వహించి అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని కొనియాడారు. అంతకు ముందు బాబూ జగజ్జివన్ రామ్ చిత్ర పటానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి. రాధాకుమారి, టి.పద్మజ,పి. డి రెహ్మాన్ , విద్యార్థులు పాల్గొన్నారు.

# అప్పన్న వార్షిక కల్యాణోత్సవం ఏర్పాట్ల పై అధికారులుతో ఈఓ సమీక్ష



సింహాచలం (విజయభాను న్యూస్): శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి వార్షిక కల్యాణోత్సవం మరియు రథోత్సవం ఈ నెల 12 వ తేదీ జరగనున్న సందర్భంగా మంగళ వారం మధ్యాహ్నం స్వామివారి కళ్యాణ మండపము నందు దేవస్థానం సిబ్బంది మరియు వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం ఈఓ జరిపారు. ఈ సమావేశము నందు స్వామివారి వార్షిక కల్యాణం సందర్భంగా రథోత్సవం నకు కావలసిన సెక్యూరిటీ గార్డుల ఏర్పాటు రోప్ పార్టీ రిహార్సల్స్ చలువ పందిళ్లు ఏర్పాటు విద్యుత్ అలంకరణ భోజన ఏర్పాట్లు వసతి ఏర్పాట్లు మంచినీటి సదుపాయం భక్తులకు ముత్యాల తలంబ్రాలు పంపిణీ రవాణా సదుపాయం సిబ్బందికి డ్యూటీలు అంబులెన్స్ ఏర్పాటు పోలీస్ బందోబస్తు ట్రాఫిక్ పోలీసులు ఏర్పాటు మెడికల్ అండ్ హెల్త్ అధికారులతోనూ విద్యుత్ శాఖ విద్యుత్ దీపాలంకరణ ఏపీఎస్ ఆర్టీసీ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ 108 సర్వీస్ వివిధ ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో ఆలయ ఈవో ఎంవి సూర్య కళ చర్చించి తగు సూచనలు చేశారు సమావేశం నందు సంబంధిత అధికారులు ఆలయ అధికారులు పాల్గొన్నారు.

# జీవీఎంసీ 35 వ వార్డు వైసీపీ కార్పొరేటర్ కార్యాలయంలో ఘనంగా మహా ఉద్యమనేత బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



అక్కయ్యపాలెం (విజయభాను న్యూస్): భారతదేశ మాజీ ఉప ప్రధాని, మహా ఉద్యమనేత బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు జీవీఎంసీ 35 వ వార్డు వైసిపి కార్పొరేటర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. బాబు జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విల్లూరి మాట్లాడుతూ అతి పిన్న వయసులో శాసనమండలిలో అడుగు పెట్టి కేంద్రమంత్రిగా, దేశ ఉప ప్రధానిగా సుమారు 52 సంవత్సరాలు దేశానికి సేవలందించారని కొనియాడారు.చేపట్టిన పదవులన్నింటికీ అన్నిటికీ వన్నె తెచ్చి ఆదర్శవంతమైన,సాహసోపేత నిర్ణయాలు తీసుకొని పరిపాలనసాగించారన్నారు. నేటి నాయకులు ఆయన మార్గదర్శకత్వంలో నడవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో వార్డు వైసీపీ నాయకులు గౌరీశంకర్,శ్రీనివాసరెడ్డి అధికసంఖ్యలో కార్యకర్తలు పాల్గొని బాబు జగజ్జీవన్ రామ్ కు నివాళులు అర్పించారు.

# విద్యుత్ సమస్య వలన వినియోగదారుల ఇబ్బందులు

**1, 2 వార్డ్ బీజేపీ అధ్యక్షులు శీరపు రామలక్ష్మి**

భీమునిపట్నం : జీవిఎంసి భీమిలి జోన్ తగరపువలస పరిధిలో తరచూ ఎదురవుతున్న విద్యుత్ సమస్యలతో వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారని జీ వి ఎం సి 1,2 వార్డ్ బి జె పి అధ్యక్షులు శీరపు. రామలక్ష్మి తెలిపారు. ఈ ప్రాంతం లో విద్యుత్ సబ్ స్టేషన్ ఉన్నప్పటికీ విద్యుత్ ఆటంకాలను ఎప్పటికప్పుడు పరిష్కరించటం లేదని అన్నారు. ఈ సబ్ స్టేషన్ పరిధిలో నాలుగు విద్యుత్ ఫీడర్ లు ఉండగా తగరపువలస, చిట్టివలస పరిధిలో రెండుఫీడర్ లు ఉన్నాయని, అయినప్పటికి తరచూ విద్యుత్ అంతరాయం జరుగుతూ ఉంటుందనీ అన్నారు. మంగళవారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు కరెంట్ లేక వినియోగదారులు చాలా ఇబ్బందులు పడ్డారనీ , విపరీతమైన ఎండ కారణంగా ఉక్క పోతతో ప్రజలు ఇబ్బందులు పడ్డారనీ తెలిపారు. అంతేకాకుండా గత కొన్ని రోజులుగా హై వోల్టేజ్, లో వోల్టేజ్ సమస్యల వల్ల విద్యుత్ ఉపకరణాలు పాడయ్యాయనీ అన్నారు. విద్యుత్ సమస్య పై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

# ఈపీడీసీఎల్ లో బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

## – ఈపిడిసిఎల్ సిఎండి కె.సంతోషరావు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థలో బాబూ జగ్జీవన్ రామ్ 115వ జయంతి వేడుకలను సంస్థ సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయ ఆవరణలో మంగళవారం ఉదయం జరిగిన కార్యక్రమంలో బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి సంస్థ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోషరావు, కార్పొరేట్ కార్యాలయ సిబ్బంది పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

అనంతరం సిఎండి కె.సంతోషరావు మాట్లాడుతూ సమాజంలోని అణగారిన వర్గాల ప్రజల అభ్యున్నతికి బాబూ జగ్జీవన్ రామ్ అందించిన సేవలు ఆచరణీయమన్నారు. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధునిగా బాబూ జగ్జీవన్‌రామ్ దేశానికి అందించిన సేవలు మనకు ఎప్పటికీ గుర్తుండిపోతాయన్నారు.

బాబూజీ 4 దశాబ్దాల పాటు పార్లమెంటేరియన్ గా, కేబినెట్ మంత్రిగా అనేక కీలక శాఖలను నిర్వహించి దేశానికి సేవలు అందించారని, దేశంలో హరిత విప్లవం వంటి సంస్కరణలను ప్రవేశ పెట్టిన బాబూ జగ్జీవన్ రామ్ ను స్మరించుకోవడం మనందరి కర్తవ్యమన్నారు.

కార్యక్రమంలో డైరెక్టర్ ఆపరేషన్స్ బి.రమేష్ ప్రసాద్, చీఫ్ జనరల్ మేనేజర్లు వి.విజయలలిత, డి.సుమన్ కళ్యాణి, బి.రామచంద్ర ప్రసాద్, జె.శ్రీనివాసరావు, ఎ.వెంకటేశ్వరరావు, ఎం.రవీంద్ర, జనరల్ మేనేజర్లు, కార్పొరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



ఢిల్లీలో కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఏర్పాటు చేసిన ఉగాది వేడుకలలో సహచర పార్లమెంటు సభ్యులతో పాల్గొన్న విశాఖపట్నం పార్లమెంటు సభ్యులు ఎం వి వి సత్యనారాయణ.




విశాఖపట్నం, వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో పార్టీ నగర అధ్యక్షులు, శాసన మండలి సభ్యులు సి.హెచ్. వంశీ కృష్ణ యాదవ్ ఆదేశాలు మేరుకు నగర ఎస్.సి విభాగం అధ్యక్షులు , రాష్ట్ర ఫోక్ అండ్ క్రియేటివిటీ అకాడమీ డైరెక్టర్ మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగజీవన్ రావ్ సేవలను కొనియాడారు. బోని శివ రామ కృష్ణ నిర్వహణ లో మాజీ ఉప ప్రధాన మంత్రి బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకులు ఘనంగా జరిగియి. అనంతరం చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి సందర్భంగా ముఖ్య అతిథి గా నగర మేయర్ గోలగాని హరి వెంకట కుమారి , జిల్లా పరిషిత్ చైర్మన్ జల్లపపల్లి సుభద్ర , శాసన మండలి సభ్యులు వరుద కల్యాణి, సమన్వయ కర్త అక్కరమాని విజయ నిర్మల, మాజీ మంత్రి వర్యులు పసుపులేటి బాల రాజు , మాజీ శాసన సభ్యులు తైనాల విజయకుమార్, పంచాకర్ల రమేష్ బాబు, రాష్ట్ర , జిల్లా వివిధ కార్పొరేషన్ చైర్మలు కోలా గురువులు, పి సుజాత సత్యనారాయణ, పి సుజాత నూక రాజు , పార్టీ రాష్ట్ర అదనపు కార్యదర్శి రవి రెడ్డి , ముఖ్య నాయకులు ప్రేమ బాబు, ద్రోణంరాజు శ్రీవాస్తవ్,పేడాడ రమణి కుమారి, పలు అనుబంధ సంఘాల నాయకులు తదితరాలు పాల్గొన్నారు .

### నేడు భీమిలీ లో 30 పడకల ఆసుపత్రి ప్రారంభం హాజరు కానున్న వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఆళ్ళ నాని

భీమునిపట్నం(విజయభాను న్యూస్) : స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం లో బుధవారం 30 పడకల ప్రత్యేక విభాగం ప్రారంభం కానున్నట్లు కేంద్రం సూపరెండెంట్ డాక్టర్ దిద్దే సిద్ధార్ధ కుమార్ తెలిపారు. మంగళవారంఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈమధ్య కాలంలో కేంద్రం లో పలు అభివృద్ధి పనులకు నిర్మాణాలు పూర్తయ్యాయని ఆయన అన్నారు. దీనిలో భాగం గా 30 పడకల ఆసుపత్రి విభాగం ను రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజనులు, క్రీడల మంత్రి అవంతి శ్రీనివాసరావు ప్రారంభించ నున్నారని ఈ కార్యక్రమం లో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఆళ్ళ కాళీ కృష్ణ శ్రీనివాస్ ( నాని ), జిల్లా ఇంచార్జి మంత్రి వ్యవ సాయ మంత్రి కూరసాల కన్నబాబు, ఎం పి లు విజయ సాయి రెడ్డి, ఎం వి వి సత్యనారాయణ తదితరులు హాజరు కానున్నారని డాక్టర్ దిద్దే సిద్ధార్ధ కుమార్ తెలిపారు.

### సచివాలయంలో కంప్యూటర్ సామాగ్రి చోరీ

భీమునిపట్నం : భీమిలి మండలంలోని, కె.నగర పాలెం సచివాలయంలో కంప్యూటర్ సామాగ్రి చోరీ కి గురయ్యాయి.భీమిలి పోలీసులు ఇచ్చిన వివరాలు ప్రకారం కె.నగరపాలెం -2 సచివాలయంలో గుర్తు తెలియని దుండగులు బల్బులు,హోల్డర్లు, విద్యుత్ వైరు చోరీ చేసి నట్లు సచివాలయం పంచాయతీ సెక్రటరీ పి. నాగగౌరి సోమవారం ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఈనెల 1న సచివాలయంకు మూసి వేసి శనివారం,ఆదివారం సెలవు కావడంతో తిరిగి 4వతేదీన ఉదయం 10గంట లకు సచివాలయం తలుపులు తీయగా లోపల సామాగ్రి చిందరవందరగా పడవేసి, లోపల ఉన్న 23 బల్బులు, 23హోల్డర్లు, విద్యుత్ వైరు కనిపించలేదనీ ఫిర్యాదు చేసారనీ ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు సి.ఐ వెంకటరమణ ఆధ్వర్యంలో క్రైం ఎ.ఎస్ ఐ మూర్తి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్లాంట్ ప్రైవేటీకరణ ప్రతిపాదన తక్షణమే ఉపసంహరించుకోవాలి

- “అరచేతిలో స్వర్గం” సామెత చంద్రబాబు మాయమాటలు ముందు చిన్నబోతుంది
- సచివాలయ వ్యవస్థ ఏర్పాటు ద్వారా గడపగడపకూ చేరువైన పరిపాలన
- జిల్లాల పునర్వ్యవస్థీకరణను స్వాగతించిన ఐదున్నర కోట్ల ఆంధ్రులు
- ఏపిఐఐసి నూతన పోర్టల్ తో పారిశ్రామిక సేవలన్నీ ఆన్‌లైన్ లోనే
- ట్విట్టర్ వేదికగా ఎంపీ(రాజ్యసభ) విజయసాయి రెడ్డి



అమరావతి (విజయభాను న్యూస్) : విశాఖ స్టీల్ ప్లాంట్ కు రబోధి ఓసీపీ బొగ్గు గని కేటాయింపు రద్దు చేయబడ్డ విషయం తనను తీవ్రంగా బాధించిందని, బొగ్గు గనిని పూర్తి స్థాయిలో వినియోగించుకుంటున్నప్పుడు ఆర్ఐఎన్ఎల్ మళ్లీ ఎందుకు వేలానికి వెళ్ళాలో నాకు అర్థం కాలేదని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ట్విట్టర్ వేదికగా పలు అంశాలు వెల్లడించారు. స్టీల్ ప్లాంట్ లాభాల బాటలో నడుస్తున్నప్పటికీ అమ్మకం కోసం ఉద్దేశపూర్వకంగా ప్లాంటును నష్ట పరిచేందుకు చేసే అనేక ప్రయత్నాలను చూస్తున్నానని అన్నారు . 2020-21 ఆర్థిక సంవత్సరంలో 28,008 కోట్లు అమ్మకపు టర్నోవర్‌ను నమోదు చేసి రికార్డు సృష్టించిందని, ఈ టర్నోవర్ అంతకుముందు సంవత్సరం కంటే 56 శాతం అధికమని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసారు. “అరచేతిలో స్వర్గం” అనే సామెత చంద్రబాబు మాయమాటలు ముందు బోసిపోయి కనిపిస్తుందని. 2019 కల్లా రాష్ట్రంలో 100% అక్షరాస్యత సాధిస్తామని 2015 ఉపాధ్యాయ దినోత్సవం నాడు చిటికెలేసి చెప్పిన చంద్రబాబు 2011లో లిటరసీ రేటు 67% ఉంటే, 2019 లో బాబు దిగిపోయే నాటికి కూడా 67% దగ్గరే ఆగిపోయిందని అన్నారు. మాయ మాటలతో ప్రజలను వంచించడం, ఇచ్చిన వాగ్ధానాలు విస్మరించడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్యని అన్నారు. .

సచివాలయ వ్యవస్థ ఏర్పాటు ద్వారా రాష్ట్రంలో ప్రతి గడపకూ పరిపాలన చేరువయ్యిందని, పౌరసేవల్లో వేగం, పారదర్శకత పెరిగిందని అన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అన్ని రకాల సేవలు అందుతున్నాయని అన్నారు. విద్య, వైద్య రంగాల్లో చేపట్టిన సంస్కరణలతో ప్రభుత్వ స్కూళ్ళు, ఆసుపత్రుల రూపురేఖలు పూర్తిగా మారిపోయాయని అన్నారు. రేషన్ సరుకులను డోర్ డెలివరీ చేస్తున్న మొట్టమొదటి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని అన్నారు. జిల్లాల పునర్వ్యవస్థీకరణ అత్యంత శాస్త్రీయంగా జరిగిందని అన్నారు. పాలనా సౌలభ్యం, అధికార, అభివృద్ధి వికేంద్రీకరణే లక్ష్యంగా ఏర్పాటు చేసిన 26 జిల్లాలు ఆణిముత్యాల్లా అభివృద్ధి చెందుతాయని అన్నారు. నాలుగు జిల్లాలకు ఎన్టీఆర్, అల్లూరి, అన్నమయ్య, శ్రీసత్యసాయి పేర్లు పెట్టి సీఎం జగన్ వారిని చిరస్మరణీయులు చేసారని అన్నారు. ఎవరెంత ఏడ్చినా ఐదున్నర కోట్ల మంది ప్రజలు మాత్రం ముఖ్యమంత్రి నిర్ణయాన్ని పెద్ద ఎత్తున స్వాగతించారని అన్నారు.

రాష్ట్రంలో పరిశ్రమలు నెలకొల్పే పారిశ్రామికవేత్తలకు అవసరమైన అన్ని రకాల సేవలు ఒకేచోట అందించేలా ఏపీఐఐసీ ఆన్లైన్ వ్యవస్థను రూపొందించిందని తెలిపారు. ఏపీఐఐసీ పరిశ్రమల శాఖతో అనుసంధానించటం ద్వారా భూమి కోసం దరఖాస్తు చేసుకునే దగ్గర నుంచి కంపెనీ వాటాల విక్రయం వరకు అన్ని సేవలనూ ఒకే క్లిక్ తో పొందే అవకాశాన్ని కల్పించిందని అన్నారు. పౌరసేవల పేరుతో ఏపిఐఐసి నూతన పోర్టర్ ప్రారంభించిందని, 14 రకాల సేవలు అందుబాటులో ఉంచిందని అన్నారు.

దేశంలో లక్ష మందికి ఏఐసీటీఈ నైపుణ్య శిక్షణకు ఏర్పాట్లు చేస్తుండగా అంతకు మించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలోని విద్యార్థులకు నైపుణ్య శిక్షణ అందిస్తోందని అన్నారు మైక్రోసాఫ్ట్ సంస్థ ద్వారా 40కి పైగా ఐటీ కోర్సుల్లో శిక్షణ ఇప్పిస్తోందని, రాష్ట్రంలోని 1.60 లక్షల మంది ఇప్పటికే ఈ కోర్సులకు ఎంపికయ్యారని దీనికి అయ్యే మొత్తం ఖర్చును ప్రభుత్వమే భరిస్తోందని అన్నారు.

# రాజశ్యామల కోసమే పీఠానికి రాజకీయ నేతల తాకిడి

## విశాఖ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర



పెందుర్తి, (విజయభాను న్యూస్) : పెందుర్తిని విశాఖ జిల్లాలో కొనసాగించేలా సీఎంను ఒప్పించిన స్వామీజీ - పీఠానికి తరలివెళ్ళిన స్థానికులు - స్వామీజీకి కృతజ్ఞతలు పెందుర్తి మండలం నుంచి వందలాది మంది స్థానికులు మంగళవారం విశాఖ శ్రీ శారదాపీఠానికి తరలివెళ్ళారు. ఎమ్మెల్యే అదీప్ రాజ్ ఆధ్వర్యంలో పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామిని కలిసారు. పెందుర్తి మండలాన్ని విశాఖ జిల్లాలోనే కొనసాగించేలా స్వామీజీ కృషి చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. పూలమాలను, దుశ్శాలువను అందించి స్వరూపానందేంద్ర స్వామి ఆశీస్సులు అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జిల్లాల పునర్విభజన ప్రతిపాదన చేసినపుడు పెందుర్తి ప్రజలు పెద్ద ఎత్తున స్వరూపానందేంద్ర స్వామిని కలిసారు. పెందుర్తి మండలం విశాఖ జిల్లా నుంచి విడిపోతే వచ్చే ఇబ్బందుల గురించి చర్చించారు. భౌగోళికంగానే గాకుండా వ్యాపార, ఉపాధి, అభివృద్ధి తదితర అంశాల్లో నష్టం ఏర్పడుతుందని స్వామీజీ దృష్టికి తీసుకొచ్చారు. పంచగ్రామల సమస్య పరిష్కారం సైతం జటిలమవుతుందని తెలిపారు. ఇటీవల విశాఖ శ్రీ శారదాపీఠం వార్షికోత్సవాలలో పాల్గొనేందుకు వచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితో స్వామీజీ ఈ అంశాలను చర్చించారు. స్థానికుల కోరిక మేరకు విశాఖ జిల్లాలోనే పెందుర్తిని కొనసాగించాల్సిందిగా సీఎంకు సూచించారు. స్వరూపానందేంద్ర స్వామి ప్రతిపాదనకు అంగీకరించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తదనుగుణంగా నిర్ణయం తీసుకోవడం పట్ల స్థానికుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. ఈ క్రమంలోనే పెందుర్తి మండల పరిధిలోని అనేక గ్రామాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు స్వామీజీని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.

రాజకీయ నీతిజ్ఞులకు ఆలవాలం మా పీఠం -స్వరూపానందేంద్ర పీఠానికి తరలివచ్చిన వందలాది మంది పెందుర్తి ప్రజలనుద్దేశించి పీఠాధిపతులు స్వరూపానం దేంద్ర స్వామి మాట్లాడారు. విశాఖ శ్రీ శారదాపీఠం అందరికీ తెలిసినా కొన్ని విషయాలు చాలామందికి తెలియవన్నారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావుతో పాటు ఎందరో ముఖ్యమంత్రులు, నేతలు పీఠాన్ని సందర్శించి రాజకీయ సమస్యల నుంచి గట్టెక్కారని తెలిపారు. పీఠంలో కొలువుదీరిన అమ్మవారి పేరే రాజశ్యామల కావడంతో ఆమె అనుగ్రహం కోసమే పీఠానికి రాజకీయ నేతలు అధికంగా వస్తుంటారని వివరించారు. విశాఖ శ్రీ శారదాపీఠం సంపన్న పీఠం కాదన్నారు. ఆర్థికంగా ఎదగాలని కూడా కోరుకోవడం లేదని స్పష్టం చేసారు. గిరిజన, దళిత, సామాన్య భక్తులకే మా పీఠం ప్రాధాన్యతనిస్తుందని చెప్పారు. ఈకారణంగానే ఆయా ప్రాంతాల్లోనే సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. పెందుర్తి ప్రజల విజ్ఞప్తితో పాటు పీఠంలో రాజశ్యామల అమ్మవారు విశాఖ పురవాసినిగా విరాజిల్లుతున్న కారణంగానే ఈ ప్రాంతాన్ని విశాఖ జిల్లాలో కొనసాగించాలని సీఎంను కోరినట్లు స్వరూపానందేంద్ర తెలిపారు. పూర్వకాలంలో విశాఖేశ్వరుడు

కొలువుదీరిన ప్రాంతంగా విశాఖపట్నం ఖ్యాతిని గడించిందని, అదే విశాఖేశ్వరుని నమూనా విగ్రహంతో పీఠంలో షణ్ముఖ శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి పీఠంలో పూజలందుకుంటున్నాడని, ఈ ప్రాంతాన్ని విభజించడం సరికాదన్న

ఆలోచన తనకుందన్నారు. పెందుర్తి ప్రాంతాన్ని విశాఖ జిల్లాలో కొనసాగించే ప్రతిపాదన పట్ల సీఎం జగన్మోహన్ రెడ్డి గొప్పగా స్పందించారని తెలిపారు. అభివృద్ధి చెందిన విశాఖ జిల్లాలో కొనసాగడం పెందుర్తి ప్రజల అదృష్టమన్నారు. అమ్మవారి అనుగ్రహంతోనే ఇది సాధ్యమైందని తెలిపారు. పెందుర్తి ప్రాంత ప్రజలకు మేలు జరగాలని, యువతకు ఉపాధి అవకాశాలు పెరగాలని స్వరూపానందేంద్ర స్వామి తన సందేశంలో ఆకాంక్షించారు.

# అప్పన్న స్వామి కి భక్తులు చందన సమర్పణ కు అవకాశం



సింహాచలం (విజయభాను న్యూస్) : శ్రీ వరాహ లక్ష్మీ నృసింహసింహ స్వామి వారికి భక్తులే చందన సమర్పణ ద్వారా అనుగ్రహం పొందేలా దేవస్థానం వర్గాలు చర్యలు చేపడుతున్నాయి. అక్షయ తృతీయ రోజున చందనం ఒలుపు తరువాత తిరిగి చందన సమర్పణ చేయటం ఆలయ సాంప్రదాయం. ఈ నేపథ్యంలో భక్తులు ఎవరైనా ఆసక్తి వున్న వారు చందనం నిమిత్తం కనీసం పదివేలు రూపాయిలు విరాళం అందిస్తే వారి పేరు మీద స్వామి వారికి చందన సమర్పణ చేస్తారని దేవస్థానం తెలియజేసింది. 10,000 రూపాయలు విరాళం ఇచ్చిన భక్తులకు 200 గ్రాములు అరగదీసిన చందనం ముక్క ప్రసాదముగా అందించ నున్నారు. లక్ష రూపాయల విరాళం ఇచ్చిన దాతలకు పది చందనం చెక్కల ప్రసాదాన్ని అందించడం జరుగుతుంది. ఆసక్తి గల దాతలు ఈ మహా అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవలని దేవస్థానం ఇఓ ఎంవి సూర్య కళ తెలియజేశారు.

# ఏపీలో లక్ష కోట్ల సాగరమాల ప్రాజెక్ట్‌లు

న్యూఢిల్లీ (విజయభాను న్యూస్) : సాగరమాల కార్యక్రమం కింద ఆంధ్రప్రదేశ్‌లో లక్ష కోట్ల విలువైన 120 ప్రాజెక్ట్‌లను గుర్తించినట్లు రేవులు, షిప్పింగ్ శాఖ మంత్రి శర్బానంద సోనోవాల్ వెల్లడించారు. వైఎస్సార్సీపీ సభ్యులు విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ రాష్ట్రంలో రేవుల చుట్టు పక్కల పారిశ్రామీకరణకు అవసరమైన మౌలిక వసతులను మరింత మెరుగు పరచడం, రేవులను ఆధునీకరించడం, రేవులకు కనెక్టివిటీని అభివృద్ధి చేయడం, కోస్టల్ షిప్పింగ్, జలరవాణా వ్యవస్థలను అభివృద్ధి చేసే ప్రాజెక్ట్‌లను సాగరమాల కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు.ఈ ప్రాజెక్ట్‌లను వివిధ కేంద్ర మంత్రిత్వ శాఖలు, ఇన్‌లాండ్ వాటర్‌వేస్ అథారిటీ ఆఫ్ ఇండియా, ఇండియన్ రైల్వేస్, ఎన్‌హెచ్‌ఏఐ, రాష్ట్ర ప్రభుత్వాలు, మేజర్ పోర్ట్‌లు అమలు చేస్తాయని మంత్రి చెప్పారు. సాగరమాల కార్యక్రమం కింద ఆంధ్రప్రదేశ్‌లో 1380 కోట్ల రూపాయల విలువైన 12 ప్రాజెక్ట్‌లు చేపట్టడం జరిగింది. అందులో 754 కోట్ల రూపాయల విలువైన 5 ప్రాజెక్ట్‌లు పూర్తయ్యాయి. 316 కోట్ల రూపాయల విలువైన 3 ప్రాజెక్ట్‌లు నిర్మాణ దశలో ఉన్నాయి. 310 కోట్ల రూపాయల విలువైన 4 ప్రాజెక్ట్‌లు ప్రారంభం కావలసి ఉందని మంత్రి వివరించారు. దేశ వ్యాప్తంగా 7,500 కిలోమీటర్ల తీర ప్రాంతం కలిగిన రాష్ట్రాల్లో సాగరమాల కార్యక్రమం కింద 5.5 లక్షల కోట్ల రూపాయలతో 800 ప్రాజెక్ట్‌లను గుర్తించినట్లు ఆయన తెలిపారు.

# వైద్య రంగంలో మార్పులపై అవగాహన

## - జిమ్సర్ ప్రో.వైస్ ఛాన్సలర్ గీతాంజలి




సాగర్‌నగర్ (విజయభాను న్యూస్): వైద్య రంగంలోకి అడుగుపెట్టేవారు వృత్తి నైపుణ్యాన్ని పెంచుకోవడానికి నూతన అంశాలపై, వైద్య విధానాలపై అవగాహన పెంచుకోవాలని గీతం డీమ్డ్ విశ్వవిద్యాల యం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి (జిమ్సర్) ప్రో-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ బి.గీతాంజలి సూచించారు. జిమ్సర్ మెడికల్ ఎడ్యుకేషన్ యూనిట్ ఆధ్యర్యంలో మంగళ వారం హౌస్ సర్జన్‌లకు ప్రత్యేక అవగాహణ తరగతలను ముఖ్యఅతిథిగా హజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ వైద్య రంగంలో నూతన చికిత్స విధానాలు, కొత్త వ్యాధులపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా వైద్య విద్యలో వస్తున్న మార్పులను అమె వివరించారు. జిమ్సర్ ఆస్పత్రి మెడికల్ సూపరెండెంట్ డాక్టర్ ఎన్.ద్వారాకానాథ్, జిమ్సర్ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జోతి పద్మజ తదితరులు పాల్గొని ప్రసంగించారు. మూడు రోజులు పాటు జరిగే ఈ అవగాహన తరగతలలో వైద్య విద్యార్థులకు మెడికో లీగల్ కేసులు, రోగి వైద్యానికి సంబంధించిన మెడికల్ రికార్డుల నిర్వహణ, రక్తనిధి ఏర్పాటు, గ్రామీణ పట్టణ వైద్య ఆరోగ్యకేంద్రాలపై అవగాహన కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

# నానో యూరియాతో దిగుబడులు పెరిగాయి

న్యూఢిల్లీ (విజయభాను న్యూస్) : ఇఫ్కో అభివృద్ధి చేసిన నానో యూరియా స్ప్రే చేసిన పంటల్లో దిగుబడులు పెరిగాయని ఎరువుల శాఖ సహాయ మంత్రి భగవంత్ ఖూబా రాజ్యసభకు తెలిపారు. వైఎస్సార్సీపీ సభ్యులు విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చి (ఐసీఏఆర్)తోపాటు కొన్ని రాష్ట్రాల వ్యవసాయ విశ్వవిద్యాలయాలు నానో యూరియాతో చేపట్టిన ప్రాథమిక ప్రయోగాల ఫలితాల అనంతరం ఇఫ్కో అభివృద్ధి చేసిన నానో యూరియాను ఫెర్టిలైడర్ కంట్రోల్ ఆర్డర్‌లో తాత్కాలికంగా చేర్చినట్లు చెప్పారు. వివిధ పంటలపై నానో యూరియా స్ప్రేను ప్రయోగాత్మకంగా వినియోగించగా ఆయా పంటల దిగుబడి పెరిగిందని అన్నారు. పైగా యూరియా వినియోగం 50 శాతం తగ్గినట్లు తెలిపారు. నానో యూరియా వినియోగానికి రైతులకు ఫెర్టిగేషన్ (నానో యూరియాను ద్రవ రూపంలో మార్చే ప్రక్రియ)కు సౌకర్యాలు అవసరమా అన్న ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ నానో యూరియాను ద్రవ రూపంలో మొక్కల ఆకులకు మాత్రమే అందిచడం జరుగుతుందని తెలిపారు. నానో యూరియా ఎరువును వినియోగాన్ని ప్రోత్సహించడానికి సదస్సులు, క్యాంప్‌లు, పొలాల్లో ప్రదర్శనలు, కిసాన్ సమ్మేళనాలను నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు.

# జిల్లాల పునర్విభజన పై ప్రజలు హర్షం వ్యక్తం



మురళీనగర్ (విజయభాను న్యూస్) : జిల్లాల పునర్విభజన పై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నూతన జిల్లాలను ఆవిష్కరించిన సందర్భంగా రెండవ రోజు కొనసాగిన సంబరాలు.... నూతన జిల్లాలను ఆవిష్కరించిన సందర్భంగా ఉత్తర నియోజకవర్గం లో వైసీపీ నాయకులు సంబరాలు రెండవ రోజు కొనసాగాయి. ఈమేరకు జీవీఎంసీ 49 వ వార్డు అల్లూరి సీతారామరాజు కాలనీ లో వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకర్రావు ఆధ్వర్యంలో మంగళవారం పునర్విభజన ను స్వాగతిస్తూ స్థానిక ప్రజలు పెద్ద ఎత్తు సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె. రాజు హాజరయ్యారు. ముందుగా దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కెకె. రాజు మాట్లాడుతూ ప్రజా పరిపాలన సౌలభ్యం చేసేందుకు నూతనంగా ఏర్పాటు అయిన జిల్లాల్లో సమర్థవంతమైన నూతన అధికారులను నియమిం చడంతో పాటుగా రెవెన్యూ డివిజన్ ను ఏర్పాటు చేయడం చారిత్రాత్మకమైన అందరికీ మేలు చేసే నిర్ణయం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తీసుకున్న సందర్భంగా ఆయన నిర్ణయాన్ని సమర్థిస్తూ స్వాగతిస్తూ కొత్త జిల్లాల ఆవశ్యకత, కొత్త జిల్లాల వల్ల కలిగే మేలు, భవిష్యత్తులో అభివృద్ధి ఏ విధంగా జరుగుతుందో ప్రజలకు తెలియజేసేందుకు ఐదు రోజుల పాటు ఉత్తర నియోజకవర్గంలో ఉత్సవాలు చేపట్టడం జరిగిందని అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన అనంతరం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు నేరుగా అదేవిధంగా సచివాలయ వ్యవస్థ ను స్థాపించి గ్రామస్థాయి నుంచి మైక్రో లెవెల్ లో ఈ విధంగా మేలు జరిగిందో జిల్లాస్థాయి డివిజన్ స్థాయిలో సైతం అదే సేవలు వేగవంతంగా చేపట్టడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా నూతన జిల్లాలు ఏర్పడడంతో భూ సంబంధిత, అభివృద్ధి, ఉపాధి, వైద్య, హౌసింగ్ కు సంబంధించి పునర్విభజన ద్వారా మెరుగైన మేలైన పాలన అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పునర్విభజన చేపట్టడం జరిగిందన్నారు. నూతన జిల్లాలు ఏర్పడడం ద్వారా కలిగే ప్రయోజనాలను ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన ఏర్పడిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాథం,సీనియర్ నాయకులు భరణికాన రామారావు,డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు,స్టాండింగ్ కమిటీ సభ్యులు శశికళ,కార్పొరేటర్లు కె.అనిల్ కుమార్ రాజు,ఆళ్ళ లీలావతి,శ్రీనివాసరావు, పి.ఉషశ్రీ,రెయ్యి వెంకటరమణ, మాజీ కార్పొరేటర్లు జి.వి రమణి రెడ్డి,బులుసు జగదీష్,బాక్సర్ రాజు, వార్డు అధ్యక్షులు నీలి రవి,పైడి రమణ,గుజ్జు వెంకటరెడ్డి, కె.పి రత్నాకర్,డైరెక్టర్లు రాయుడు శ్రీను,యన్.రవికుమార్, ఐ.రవి కుమార్, సీనియర్ నాయకులు,అనుబంధ సంఘాల అధ్యక్షులు, సభ్యులు,బూత్ కన్వీనర్లు, సభ్యులు,మహిళా నాయకురాల్లు,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⭑ Phone : 2564353, Fax : 0891-2569004 ⭑ e-mail: vijayabhanudaily@gmail.com